# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :82 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 21-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## యాదాద్రిలో నృసింహ స్వామి జయంత్యోత్సవాలు ప్రారంభం..

యాదాద్రి : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి స్వయంభూ ప్రధానాలయం, అనుబంధ దేవాలయం శ్రీపూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం లక్ష్మీనృసింహస్వామి జయంత్యోత్సవాలను అర్చకులు అత్యంత వైభవంగా ప్రారంభించారు. గర్భాలయ ముఖ మండపంలో మంత్ర సౌష్టవంగా, వేద సౌష్టవంగా, కళాత్మకంగా మహావైభోపేతంగా ఉత్సవాలు జరిగాయి. ఉదయం ప్రధానాలయాన్ని తెరిచిన అర్చకులు శ్రీస్వామివారికి అభిషేకం, అర్చనలు జరిగాయి. 8.30 గంటలకు ఆలయ ముఖ మండపంలో స్వస్తీవాచనం, విశ్వక్సేనారధన పూజ, పుణ్యాహవాచనం, ఋత్విక్ వరణం, కుంకుమార్చన, రక్షాబంధనం వంటి కైంకర్యాలను నిర్వహిస్తారు. అనంతరం శ్రీస్వామివారికి లక్ష కుంకుమార్చన గావించనున్నారు. 11 గంటలకు తిరు వేంకటపతి అలంకారసేవలో శ్రీస్వామి వారిని ఆలయంలో ఊరేగింపు చేపడతారు. సాయంత్రం 6.00 గంటలకు మృతసంగ్రహణం, అంకురార్పణ, హవనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, తాండూరు వెంకటాచార్యులు, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహారెడ్డి, ఈవో భాస్కరరావు చేపట్టారు.

## వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే..ప్రధాని మోదీ



ఒడిశా:ఒడిశాలో తొలిసారిగా బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఒడిశాలో పర్యటించారు. ఈ సందర్భంగా ధెంకనల్‌లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రసంగించారు.ఒడిశాలో నీరు, అడవి భూమి ఉన్నప్పటికీ అత్యంత దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. 25ఏళ్లుగా బిజూ జనతా దళ్(బీజేడీ) ప్రభుత్వం ఉన్నా రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. బీజేడీ హయాంలో పూరీలో ఉన్న జగన్నాథ ఆలయం కూడా సురక్షితం లేదని ఆరోపించారు. ఒడిశా ప్రభుత్వం పూర్తిగా అవినీతిపరుల నియంత్రణలో ఉందని మండిపడ్డారు.రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడ్డాక అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని వెల్లడించారు. గత పదేళ్లలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందిందో దేశ ప్రజలంతా చూశారన్నారు. 21వ శతాబ్దపు ఒడిశా అభివృద్ధిలో వేగం కావాలని, అది కేవలం బీజేపీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. బహిరంగ సభకు ముందు మోడీ ఒడిశాలోని పూరీలో రోడ్ షో నిర్వహించారు. పూరీలోని జగన్నాథ ఆలయంలో పూజలు చేశారు. పూరీ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి సంబిత్ పాత్ర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒడిశాలోని ఐదు లోక్‌సభ నియోజకవర్గాలు, 35 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.

## యాదాద్రి భక్తులకు డ్రెస్ కోడ్.. జూన్ 1 నుంచి అమల్లోకి..

హైదరాబాద్, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి చేస్తూ ఆలయ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. నరసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని యాదగిరిగుట్ట దేవస్థానం తాజాగా ఆదివారం నిర్ణయించింది. వివిధ సేవల్లో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించాలనే నిబంధన జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది. కాగా.. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం అనంతరం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయంలో ఇప్పటికే ఆలయ ఈవోతో పాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు తీసుకోవాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. నిత్య కల్యాణం, హోమం, జోడు సేవ, శ్రీసుదర్శన నరసింహ హోమం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రాలు ధరించాలని నిబంధన విధించారు.

టీటీడీ తరహాలోనే.. నియమాలు

తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగానే యాదాద్రిలో కూడా భక్తుల వీఐపీ బ్రేక్ దర్శనానికి డ్రెస్ కోడ్ తప్పనిసరి చేసింది. స్వామివారి విరామ దర్శనానికి వచ్చే భక్తులకు ఈ నిబంధన తప్పనిసరిగా వర్తిస్తుందని, అదేవిధంగా సాధారణ



ధర్మ దర్శనానికి క్యూ లైన్లో వచ్చే భక్తులకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉందని యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కరరావు తెలిపారు. జూన్ 1 నుంచి ఆలయంలో డ్రెస్ కోడ్ నిబంధనలు కఠినంగా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఆలయంలో ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంపొందించేందుకే ఇలాంటి నిబంధనలు అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు యాదాద్రీశుని క్షేత్ర ప్రాధాన్యతను తెలియజేసేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని, బోర్డుపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే వివరాలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఈవో తెలిపారు.

## విద్యావంతులు మేల్కొనండి.. కేటీఆర్

ఇల్లందు: పచ్చి అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యావంతులు కర్రుకాల్చి వాత పెట్టాలని పిలుపు ఇచ్చారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్. విద్యావంతులు ఉదాసీనంగా ఉంటే మరిన్ని అబద్దాలాడుతూ, అసలు హామీలే ఇవ్వలేదని అంటారని హెచ్చరించారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో నేడు ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా కెటిఆర్ ప్రసంగిస్తూ, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై రేవంత్ సర్కార్ పచ్చి అబద్దాలాడుతున్నారని మండిపడ్డారు. పెళ్లి కాలేదంట.. సంసారం అయిపోయి పిల్లలు పుట్టింద్రంటా అని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చానని రేవంత్ అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మొదటి ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని రేవంత్ హామీ ఇచ్చిండు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా కొత్తగా ఇవ్వలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అంటున్నాడు. ఒక ఉద్యోగం ఇవ్వాలంటే నోటిఫికేషన్, పరీక్ష, ఇంటర్వ్యూ జరిగిన తర్వాత నియామకం పత్రం ఇవ్వాలి. మరి రేవంత్ వచ్చిన తర్వాత ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారు..? ఒక్కంటే ఒక్కటి కూడా ఇవ్వలేదు. 30 వేల ఉద్యోగాలు ఎక్కడి నుంచి వచ్చాయంటే బుకాయిస్తున్నాడు దబాయిస్తున్నాడు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చేశాను అంటున్నాడు. మరోసారి నిరుద్యోగులను పిచ్చోళ్లను చేయడానికి నోటికొచ్చినట్టు వాగుతున్నాడు. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం.. నియామక పత్రాలు ఇచ్చింది మాత్రమే రేవంత్ రెడ్డి. ఈ సీఎంకు బద్ది చెప్పాలంటే, 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేరాలంటే, ఆ ఒత్తిడి ఉండాలంటే దమ్మున్న రాకేశ్ రెడ్డిని గెలిపిస్తే



శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తాడని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజుల్లేకుండా ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. కేసీఆర్ హయాంలో టెట్‌కు దరఖాస్తు ఫీజు రూ. 400 పెడితే.. ఇదే రేవంత్ నానా యాగీ చేసిండు. ఇవాళ టెట్ పరీక్షకు వెయ్యి పెట్టిండు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మొదటి కేబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ వేస్తామన్నారు. ఆ హామీ కూడా నెరవేరలేదు. సింగరేణిలో 24 వేల వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. సింగరేణిని అదానీకి అమ్మేందుకు రేవంత్ సిద్ధంగా ఉన్నాడు. ఇదే విషయంపై మోదీతో రేవంత్ కూడబలుక్కున్నాడు. చివరకు సింగరేణిని కూడా ప్రయివేటుపరం చేస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సభ లో రాజ్య సభ సభ్యులు రవిచంద్ర,అభ్యర్థి రాకేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, డి.రాజేందర్, ఎం ఎల్ సి సత్యవతి రాథోడ్, జిల్లా పరిషత్ చైర్మన్ బిందు,లక్కినేని సురేందర్,రంగనాథ్, సిలివేరు సత్యనారయణ వార్డు సభ్యులు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెలికాప్టర్ ప్రమాదం.. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం





టెహ్రాన్: ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ (ఇబ్రహీం రైసీ) హెలికాప్టర్ ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కూలిన ప్రాంతంలో ఎవరూ బతికున్న ఆనవాళ్లు లేవని ఇరాన్ అధికారిక మీడియా. హెలికాప్టర్ కూలిన ప్రాంతం మొత్తం కాలిపోయిందని. అందులో అధ్యక్షుడు రైసీతోపాటు విదేశాంగ మంత్రి అబ్దొల్లాహియాన్, అజర్ బైజాన్ గవర్నర్, ఇతరత్రా ప్రయాణిస్తున్నారు. అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఆదివారం సాయంత్రం అజర్‌బైజన్ సరిహద్దుల్లోని జోల్ఫాలో కుప్పకూలిన విషయం తెలిసిందే. అజర్‌బైజాన్ సరిహద్దులో ఇరు దేశాలు సంయుక్తంగా నిర్మించిన డ్యామ్ ప్రారంభోత్సవానికి వెళ్లిన అధ్యక్షుడు, తిరుగు ప్రయాణంలో తబ్రిజ్ నగరానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. భారీ పొగమంచు మధ్య పర్వత ప్రాంతాలను దాటుతుండగా హెలికాప్టర్ కుప్పలిందని ఇరాన్ అధికారులు తెలిపారు. అయితే ఎత్తయిన కొండలు, ప్రతికూల వాతావరణం నేపథ్యంలో చర్యలకు ఆటకం ఏర్పడింది. దీంతో సోమవారం ఉదయం రెస్క్యూ బృందాలు ప్రమాద స్థలానికి చేరుకున్నాయి. అంతకుముందు మానవ రహిత విమానాల ద్వారా హెలికాప్టర్ కూలిన ప్రదేశాలను గుర్తించారు.

ఎవరీ ఇబ్రహీం రైసీ?

ఇరాన్‌లో మతతత్వ పాలనకు గట్టి మద్దతుదారుగా రైసీ నిలిచారు. ఇరాన్ సుప్రీం అయతుల్లా ఖమేనీకి అత్యంత సన్నిహితుడు, ఆయనకు వారసుడిగా రైసీ గుర్తింపు పొందారు. 1988లో ఖైదీలను సామూహికంగా ఉరితీసినందుకు అమెరికా, ఇతర దేశాల నుంచి ఆయన ఆంక్షల్ని ఎదుర్కొన్నారు. గతంలో ఇరాన్ న్యాయవ్యవస్థను నడిపారు. 2021 అధ్యక్ష ఎన్నికల్లో తన ప్రత్యర్థులందర్నీ పక్కకు తప్పించి, తక్కువ ఓటింగ్‌తో రైసీ గెలుపొందటం వివాదాస్పదమైంది. అధికారం చేపట్టినప్పటి నుంచి దేశంలో నైతిక చట్టాలను కఠినతరం చేయడం. ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్ని ఉక్కుపాదంతో అణచివేశారు.కాగా, రైసీ దుర్మరణంతో ఇరాన్ తదుపరి అధ్యక్షుడి రేసులో ప్రస్తుత ఉపాధ్యక్ష పదవిలో కొనసాగుతున్న మొహమ్మద్ మొఖబర్ ముందంజలో ఉన్నారు. ఇరాన్ సుప్రిమో అయాతుల్లా అలీ ఖమేనీ ఆమోదం తెలపాల్సి ఉంది.

ప్రధాని మోదీ సంతాపం..

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణం పట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత్-ఇరాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతమవడంలో ఆయన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో ఇరాన్‌కు భారత్ అండగా నిలుస్తుందని చెప్పారు.

దేశాధ్యక్షుడు మరణిస్తే.. కొత్త అధ్యక్షుడెవరు?..

టెహ్రాన్: ఇరాన్ అధ్యక్షుడు(ఇరాన్ ప్రెసిడెంట్) ఇబ్రహీం రైసీ .. హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణానికి చెందిన విషం. ఆయనతో పాటు మొత్తం 9 మంది హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే దేశాధ్యక్షుడు అకస్మాత్తుగా మరణిస్తే, మరి ఆ అధ్యక్ష కోసం ఎవరు భర్తీ చేస్తారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఎవరినైనా తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రకటితారా లేక హుటాహుటిన ఎన్నికలు నిర్వహిస్తారా అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం.. ఒక వేళ దేశాధ్యక్షుడు మరణిస్తే, ఆ దేశ తొలి ఉపాధ్యక్షుడి .. దేశాధ్య క్ష బాధ్యతలు సత్వరం చేపట్టాల్సి ఉంటుంది. దీనికి సుప్రీ నేత ఆమోదం దక్కాల్సి ఉంటుంది. సుప్రీం నేత ఆమోదం తర్వాత అధ్యక్షుడికి అధికారాలు, బాధ్యతలను అప్పగిస్తారు. ప్రస్తుతం తొలి ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ మొఖ్‌బీర్ ఉన్నారు. రైసీ మరణాన్ని ధ్రువీకరించారు కాబట్టి, ఆయన స్థానంలో మొఖ్‌బీర్ దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. ఇరాన్ సుప్రీం నేత అయోతుల్లా అలీ ఖమేనీ ఆమోదం తెలుపకే ఈ అధికార మార్పిడి జరుగుతుంది. అయితే రైసీ కాప్టర్ జరిగిన ప్రమాద స్థలానకి మొఖ్‌బీర్ వెళ్లినట్లు ఉన్నాయి. ఇరాన్ సర్కారులో మూడు శాఖలు కీలకమైనవి. దేశ ఉపాధ్య క్షుడు, పార్లమెంట్ స్పీకర్, న్యాయ వ్యవస్థ అధిపతి.. ఈ ముగ్గురూ ముఖ్యమైనవాళ్లు. ఈ ముగ్గురు అనుమతితోనే .. పాలనలో మార్పులు తేవాలి. అయితే రాబోయే 50 రోజుల్లో కొత్త అధ్య క్షుడి కోసం ఎన్నిక నిర్వ హించాల్సి ఉంటుంది. అప్పటి వరకు ఉపాధ్యక్షుడే.. తాత్కాలి అధ్యక్షుడి పాత్రను పోషించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ దేశమైన ఇరాన్‌లో.. సుప్రీం లీడరే అతి కీలకం. దేశీయ, విదేశీయ వ్యవహారాల్లో ఆయన తీసుకునే నిర్ణయాలే ముఖ్యం. దేశాధ్యక్షుడి కన్నా.. అధికారాల'న్నీ సుప్రీం నేత ఆధీనంలోనే ఉంటాయి. మాజీ అధ్య క్షుడు హసన్ రౌహనీ, సుప్రీం నేత ఖమోనీ మధ్య గతంలో సరైన సంబంధాలు ఉండేవికాదు. కానీ అధ్య క్షుడు రైసీ మాత్రం ఖమేనీతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. రైసీని సుప్రీం నేతగా తీర్చిదిద్దాల'ని ఖమోనీ ప్రయత్నిస్తున్నట్లు ఇరానియన్లు నిరూపించారు.

## తెలంగాణలో కొత్త ఫైర్ బ్రాండ్ ఎవరు?



హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ తమ కొత్త ఫైర్ బ్రాండ్ పై దృష్టి సారించింది. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా జోడు పదవుల్లో రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్ష పదవికి సమర్థుడైన వ్యక్తిని కాంగ్రెస్ అధిష్టానం అన్వేషిస్తోంది. ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ అధిష్టానం అంచనాలకు మించి రేవంత్ రెడ్డి రాణించారు. దీంతో ఆయన స్థాయి వ్యక్తికే పీసీసీ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తోంది. తెలంగాణలో 2021లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. వాగ్దాటి, సూటి విమర్శలు, ముక్కుసూటితనంగా మాట్లాడటం, చెప్పాలనుకున్న విషయాన్ని కుండబద్దలు కొట్టడం, ఎక్కడా తొట్రుపాటు లేకుండా అనర్గళంగా మ్లాడటం వంటి వాటి ద్వారా రేవంత్ రెడ్డి ఫైర్ బ్రాండ్ గా పేరొందారు. ఈ విషయాల్లో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధీటుగా నిలిచారు. కేసీఆర్ కు తాను మాత్రమే ప్రత్యామ్నాయం అని నిరూపించుకోవడంతోనే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు. అయితే అసెంబ్లీ ఎన్నికలతోపాటు తాజాగా పార్లమెంటు ఎన్నికలు కూడా ముగిశాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రేవంత్ స్థానంలో కొత్త ఫైర్ బ్రాండ్ ను అన్వేషిస్తోంది. బీఆర్ఎస్ అధినేత, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ధాటికి కుదేలయిన తెలంగాణ కాంగ్రెస్ ను దాదాపు ఒంటి చేత్తో అధికారంలోకి తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదే అనడంలో ఎవరికీ ఎలాంటి అతిశయోక్తులు అవసరం లేదు. ఈ నేపథ్యంలో అలాంటి సమర్థత ఉన్న నేతకే పీసీసీ పగ్గాలు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ స్థానాన్ని సొంతం చేసుకుని పార్టీని ముందుండి నడిపించగల సమర్థులైన రేవంత్ రెడ్డి వంటి నాయకులు కనిపించడం లేదంటున్నారు. కొంతలో కొంత సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టవచ్చని ప్రచారం జరుగుతోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో జగ్గారెడ్డి సంగారెడ్డిలో ఓటమి పాలయ్యారు. మరోవైపు కర్ణాటకలో డీకే శివకుమార్ కు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారని.. అలాగే తనకు కూడా పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరుతున్నట్టు చెబుతున్నారు. ఇంకోవైపు ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఓటమిపాలయిన మధు యాష్కీ గౌడ్ కూడా పీసీసీ అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నట్టు సమాచారం. ఆయన బీసీ కార్డును ప్రయోగిస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే ఎస్సీల నుంచి అద్దంకి దయాకర్, బీసీల నుంచి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కూడా పీసీసీ అధ్యక్ష పదవిపై కన్నేశారంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి అంత సమర్థుడు మాత్రం ఇప్పటిదాకా అధిష్టానానికి లభించలేదని అంటున్నారు. అలాంటి నాయకుడు దొరికితే పీసీసీ అధ్యక్షుడి మార్పు ఉంటుందని చెబుతున్నారు.

## జూన్ 9 నుంచి చేప ప్రసాదం పంపిణీ

హైదరాబాద్: మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది.. బత్తిని కుటుంబ సభ్యులు (చేప ప్రసాదం) హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం(చేప ప్రసాదం) అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాదికూడా చేప ప్రసాదం పంపిణీకి బత్తిని ఫ్యామిలీ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు ఉంచారు. ఈ ఏడాది మృగశిర కార్తె జూన్ 8న(జూన్ 8) శనివారం ఉదయం పదకొండు గంటలకు ప్రవేశిస్తుంది. జూన్ 8 ఉదయం పదకొండు గంటల నుండి జూన్ 9వ తేదీ ఉదయం పదకొండు గంటల వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో(నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్) చేప ప్రసాదం పంపిణీ జరుగుతుంది. చేప ప్రసాదం పూర్తిగా ఉచితంగా భక్తులకు అందిస్తామని అన్నారు. వివిధ ఫౌండేషన్ల సహకారంతో.. మెడికల్ సర్వీస్, భోజన సౌకర్యం, మంచి నీటి సరఫరా 24 గంటల పాటు భక్తులకు ఉచితంగా అందించబడుతుంది. ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు చేప శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు మందు ప్రసాదాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీకి గత ప్రభు త్వాలు అన్ని ఏర్పాట్లు చేసిన విధంగానే.. ఈ ప్రభుత్వాన్నిసైతం తగిన ఏర్పాట్లు చేయాలి. చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

## ఓటమి భయంతోనే టీడీపీ కుట్రపూరిత ప్రచారం

తిరుపతి : తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఓడిపోతుందని తెలిసిపోవడంతోనే ఆ పార్టీ నాయకులు తమపై తప్పుడు ఆరోపణలతో ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి విమర్శించారు. ఆదివారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ా% లోకేశ్ ట్విట్టర్ లో మాపై తప్పుడు పోస్టులు పెడుతున్నాడన్నారు. ఐదేళ్లు మంత్రిగా పనిచేసి టికెట్ తెచ్చుకోలేని దేవినేని ఉమా కూడా మాట్లాడుతున్నాడన్నారు. 2013 నుంచి ఆఫ్రికాలో మేము వ్యాపారం చేస్తున్నామని, ఇక్కడ నుంచి వాహనాలు, మెషినరీ అక్కడకు పంపిస్తున్నామని చెబుతూ మొదటి విడత గా 20 బండ్లు బాంబే పోర్ట్ నుంచి షిప్ లో పంపిస్తునామని చెప్పారు. అక్కడ చేస్తున్న ఫెరో మగనీస్, సిలికాన్ మైనింగ్ ప్రాజెక్ట్ ల అవసరాలకోసం స్వర్ణ మెటల్స్ కు 100 వెహికల్స్ అవసరం ఉంది, ఇక్కడ నుంచి వాహనాలు పంపిస్తున్నామన్నారు. దీనిపై తాము విదేశాలకు పారిపోతున్నామని , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశాలకు పారిపోతున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. దీనీపై పచ్చ పత్రికలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. 4వ తేది ఎన్నికలు ఫలితాలు తర్వాత వాళ్ళు ఎక్కడ



ముఖాలు పెట్టుకుంటారో చూడాలని,తాము చేసిన సంక్షేమ పథకాలు వల్లే పోలింగ్ పెరిగిందని అంటూ 4వ తేదీ రిజల్ట్ తర్వాత అన్ని మాట్లాడదామన్నారు. పోలింగ్ శాతం పెరగటానికి మహిళలే కారణమని ఐ పాక్ టీమ్ ఇదే చెప్పిందని, తమకు అనుకూల ఓటు 7 నుంచి 8 శాతం పెరిగిందని చెప్పారు. అందరి కృషివల్లే మేము ఎక్కువ సీట్లు ఘన విజయం సాధిస్తున్నామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ధీమా వ్యక్తం చేసారు.

## సంపాదకీయం

మంగళవారం 21-05-2024

# పతనానికి ఎన్నో కారణాలున్నాయి

మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాజాగా మరొక గొప్పమాట సెలవిచ్చారు. ఆయన ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ ఎన్నికల సభలో 17వ తేదీన ప్రసంగిస్తూ, ఒకవేళ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీల ఇండియా కూటమి అధికారానికి వచ్చినట్టయితే అయోధ్యలోని రామ మందిరంపైకి బుల్డోజర్లను పంపి కూల్చివేయగలదని అన్నారు. రామ్‌లల్లాను తిరిగి గుడారం కిందకు తీసుకురాగలదన్నారు.అంతేకాదు, బుల్డోజర్లను ఎక్కడ నడపాలో ఆ రెండు పార్టీలు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వద్ద ట్యూషన్ చెప్పించుకోవాలని కూడా సూచించారు. వాటిని యోగి నడిపింది ఎవరి ఇళ్ల పైకో తెలిసిందే. ఇటువంటి మాటలు విన్న నాగరికులైన ప్రజలకు, సాధారణ ప్రజలకు సైతం, ఒక ప్రజాస్వామిక దేశ ప్రధానమంత్రి ఈ తీరున మాట్లాడగలరా అని నమ్మశక్యంగా తోచదు. అయితే, ఆయన ఈ విధమైన పతనానికి తగిన కారణాలున్నాయి. అవేమిటో మునుముందు చూద్దాము.రాజకీయాల్లో కొన్ని దశాబ్దాల అనుభవం, ముఖ్యమంత్రిగా, ప్రధానిగా మరికొన్ని దశాబ్దాల అనుభవం గల మోదీకి 2014, 2019 ఎన్నికల ప్రచారంలో లేనివిధంగా ఈసారి నిజంగా భయంకరమైన స్థాయికి దిగజారి ప్రచారాలు సాగిస్తున్నారు. పైన పేర్కొన్నది ఒకరోజు నాటి ఒక సభ గురించి మాత్రమే. కాని ప్రస్తుత ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి మొదలుకొని వారాలకు వారాలు గడుస్తున్నా ఆయన ప్రచారం ఇదే ధోరణిలో నడుస్తున్నది.2014, 2019లో లేని ఈ కొత్త మార్పు ఇప్పుడెందుకని కొందరు ఆశ్చర్యపోవచ్చు. ఆయన గత ముప్పై ఏండ్లలోనే ఏ పార్టీకి గాని, కూటమికి గాని రాని విధంగా ఈ రెండు మార్లు బీజేపీకి లోక్‌సభలో పూర్తి మెజారిటీని సాధించారు. పరిపాలన మాట ఎట్లున్నా సొంత పార్టీలో, మొత్తం దేశ రాజకీయాలలో తిరుగులేని నాయకునిగా పేరు తెచ్చుకున్నారు. భారతదేశంలోనే గాక విదేశాలలో కూడా. ప్రస్తుత 2024 ఎన్నికలలోనూ సీట్లు ఒకవేళ కొంత తగ్గినా ఆయనే తిరిగి ప్రధాని కాగలరన్నది దేశ, విదేశాలలో, ఇక్కడి ప్రతిపక్షాలలో కూడా ఎక్కువమంది నమ్ముతున్న మాట.అటువంటప్పుడు ఏ విధంగా ఆలోచించినా నరేంద్ర మోదీ తన స్థాయిని మరిచి, తన వ్యక్తిత్వాన్ని ఇంతగా పతనం చేసుకొని, ఇంతగా దేశ విదేశాలలో అప్రతిష్ట పాలవుతూ, సమాజానికి ఇంత తీవ్రమైన హాని కలుగజేస్తూ, ప్రజాస్వామిక విలువలను ఇంతగా నష్టపరుస్తూ , ఇంత హీనంగా వ్యవహరించవలసిన అగత్యం ఏమి వచ్చిందన్నది పలువురికి బోధపడని విషయం. సాధారణంగా ఒక పార్టీ వరుసగా రెండు సార్లు అధికారంలో ఉన్నప్పుడు కొంత యాంటీ ఇన్‌కంబెన్సీ అనేది ఏర్పడుతుంది.కాని అటువంటిది లేకపోగా తనకు ప్రజాదరణ ఇంకా పెరిగినట్టు నిరూపించుకోవాలన్నది మోదీ ఆలోచన అయినట్టు కనిపిస్తున్నది. తన నాయకత్వాన బీజేపీ 2014లో 282 సీట్లు గెలువగా 2019లో 303కు పెంచుకున్నది. అదేవిధంగా ఆయన కూటమి అయిన ఎన్డీయే సీట్లు 336 నుంచి 353కు పెరిగాయి. ఆ విధంగా మొదటిసారి నుంచి రెండవసారికి యాంటీ ఇన్‌కంబెన్సీ లేకపోయింది. అందుకు మోదీకి ప్రశంసలు లభించాయి. ఈ మూడవసారి కూడా వరుసగా అధికారానికి వచ్చి నెహ్రూ రికార్డును చెరిపివేయాలని, అంతేగాక, బీజేపీ, ఎన్డీయేల బలాన్ని మరింత పెంచాలన్న కోరిక ఆయనకు బలంగా ఉన్నట్టున్నది. అందువల్లనే కావచ్చు 2024లోనూ తమదే అధికారం అనటంతో ఆగక 'చార్ సౌ పార్' అంటూ సీట్లు 400 దాటుతామని మొదటినుంచి పదే పదే ప్రకటిస్తున్నారు. ఇది తేలికైన లక్ష్యం కాదు. మూడవసారి కూడా గెలవాలని కోరుకోవటం వేరు, 400 స్థానాలు దాటాలనుకోవటం వేరు.సరిగ్గా ఇక్కడే సమస్యకు మూలం ఉన్నట్టు కనిపిస్తున్నది. గెలవటం మాట సరేసరి కాగా, 400 సీట్లు సాధించటమన్న లక్ష్యాన్ని మోదీ తనకు తాను ఒక మహా ప్రతిష్ఠాత్మకమైన విషయంగా మార్చుకున్నట్టు కనిపిస్తున్నది. అదిగాని జరిగినట్టయితే దాని ప్రభావాలు పలు విధాలుగా ఉంటాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమి దారుణంగా దెబ్బతినిపోతాయి. ఏ కూటమిలోనూ చేరని తటస్థ పార్టీలు బలహీనపడి నైతికంగా, రాజకీయంగా కుంగిపోతాయి.స్వాతంత్ర్యం లభించినప్పటి నుంచి గత 75 ఏండ్లలో ఏ పార్టీకి ఎప్పుడూ లేనంత ఖ్యాతి బీజేపీకి పెరుగుతుంది. తామింకా అధికారంలో లేని రాష్ట్రాలలో అధికార సాధనకు మార్గం సుగమమవుతుంది. ముఖ్యంగా, ఇంతకాలం జనసంఘ్‌కు గాని, బీజేపీకి గాని, సంఘ్‌పరివార్‌కు గాని కొరకరాని కొయ్యగా మిగిలిన దక్షిణాది స్వాధీనమయ్యే అవకాశం బహుశా లభిస్తుంది. పరిపాలనాపరంగా, మతతత్వపరంగా ఎదురవుతున్న విమర్శలను ఇక ఇప్పటిస్థాయిలో అయినా లెక్కపెట్టవలసిన అవసరం ఉండదు.బీజేపీ సుదూర భవిష్యత్తులో ఎంతమాత్రం ఎదురులేని శక్తిగా మారుతుంది. పార్టీ అజెండాలో గల కొన్ని వివాదాస్పద అంశాలను ఇప్పటికే అమలుకు తేగా, తక్కినవాటి అమలుకు కూడా వీలు కలుగుతుంది. రాజ్యాంగం రద్దు ఆలోచన నిజంగానే ఉన్నపక్షంలో ఆ పని చేయగలరు కావొచ్చు. మరొకస్థాయిలో, సంఘ్ పరివార్‌కు మొదటినుంచి కూడా భారతదేశాన్ని హిందూరాజ్యంగా మార్చే తలంపు ఉన్నందున, ఆ దిశలో ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకుంటున్న దరిమిలా, ఇకముందు అనేక చర్యలు ఎటువంటి సంకోచం లేకుండా తీసుకోగలరు.ఇక వ్యక్తిగతంగా మోదీ నాయకత్వానికి కలిగే ఉపయోగాల గురించి చెప్పనక్కరలేదు. ఇట్లా పలువిధాలుగా చూసినప్పుడు, 400 స్థానాల ప్రాముఖ్యం ఏమిటో గ్రహించవచ్చు. మోదీకి గుజరాత్ రోజుల నుంచి కూడా తను మొదట సంఘ్‌పరివార్ సంస్థలలో పనిచేస్తుండినా, తర్వాత రాజకీయాలలోకి వచ్చినా, ముఖ్యమంత్రి అయినా చాలా పట్టుదల మనిషి అనే పేరున్నది. ఆ విధంగా ఇప్పుడు 400 సీట్ల లక్ష్యాన్ని నిర్ణయించింది తనే తప్ప సంఘ్‌పరివార్ కాదు. దానిని సాధించాలన్న పట్టుదల తనకున్నది అందువల్లనేనని అనుకోవచ్చు. ఇక్కడ మరొకమాట కూడా చెప్పుకోవాలి.బీజేపీకి మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ అయినప్పటికీ, ముఖ్యంగా గోల్వాల్కర్ తర్వాత కాలంలో పార్టీ నాయకులు ఏదో ఒక మేర స్వతంత్రించి వ్యవహరించటం మొదలుపెట్టారు. ఇది వాజపేయి, అద్వానీల కాలంలో స్పష్టమైంది. ఈ లక్షణాలను మోదీ సైతం గుజరాత్ రోజుల నుంచే ప్రదర్శించటం మొదలైంది. బయటి లోకానికి ఎక్కువ కన్పించకపోయినా ఇప్పటికీ కొనసాగుతున్నది. ఈ పరిస్థితిని పరివార్ నాయకత్వం గుర్తించినప్పటికీ మోదీ బలం, ప్రభుత్వ అధికారం, దాన్ని ఆధారం చేసుకొని హిందూత్వ అజెండాను ముందుకు తీసుకుపోగలగటం వంటి అవకాశాల దృష్ట్యా ఏమీ అనలేకుండా ఉన్నది. పరివార్‌లోనూ కొందరికి అధికారపు రుచి దొరికిందంటారు. ఇది కూడా మోదీ బలాన్ని ఆత్మవిశ్వాసాన్ని, ధీమాను పెంచుతున్నదనుకోవాలి.మొత్తానికి మోదీకి మొదటినుంచి గల ఈ పట్టుదల తత్వం కూడా ఇపుడు 400 సీట్ల పట్టుదలలో ప్రతిఫలిస్తున్నదని చెప్పాలి. ఆ విధంగా జరుగుతుందా లేదా అనేది వేరే విషయం. కాని ప్రస్తుతానికి తన పట్టుదలను గమనించి అర్థం చేసుకోవటం అవసరం. ప్రతిపక్షాలతో పాటు మోదీ విమర్శకులు చేస్తున్నట్టు ఇవన్నీ పగటి కలలంటూ కొట్టివేయటం వల్ల ఉపయోగం ఉండదు. ఒక స్థితిని సక్రమంగా అర్థం చేసుకొనేవారే అందుకు

# సంకర సంస్కృతిలోకి దక్షిణాది రాష్ట్రాలు



హైదరాబాద్,వ్యవసాయానికి ఎద్దులను, పాల కోసం బర్రెలను పెంచడం మట్టుకే ఇక్కడి ప్రజలకు తెలిసిన పశు సంపద అవసరాలు. పొలాల అమావాస్య లాంటి పండుగలు జరిగే చోట ఎద్దులను అలంకరిస్తుంటారు. ఆవును పూజించడం, దాని పెడను పవిత్రంగా భావించడం, గోమూత్రాన్ని సేవించడం ఉత్తరాదిలో కనబడే ఆచారం. ప్రత్యేకంగా గోవులను ఒక చోట చేర్చి దాణా పెడుతూ వాటిని దైవ స్వరూపంగా భావించి సాకడం అక్కడి గోశాల విధానం. ఇప్పుడు దక్షిణాన కూడా గోశాలలు మొదలయ్యాయి. కాషాయం ఒక రంగు. ఆ రంగు బట్టలు, తలపాగా, జెండా ఇప్పుడు ఒక జాతి పేటెంట్‌గా మారిపోయింది. దక్షిణాది నగరాల్లోకి వలస వచ్చిన ఉత్తరాది వ్యాపారులు ఈ సంస్కృతిని విరివిగా ప్రచారానికి తెచ్చారు. అన్ని రంగుల్ని ఒక్కలా ఆదరించిన దక్షిణాదిలో ఇళ్లపై కాషాయ జెండా కొత్తగా మారింది. పెళ్లిళ్లలో హోమాలు, దాండియా, మెహందీ ఫంక్షన్లు వచ్చేశాయి. హిందీ సినిమాల్లో కనబడే ఈ ఉత్తరాది వివాహ ఆచారాలు ఇప్పుడు ఇక్కడ కూడా ప్రాధాన్యతను సాధించాయి.శతాబ్దాల పాటు మానవ జీవన విధానాలను చిలికి తీసిన మీగడ రూపమే ఆ జాతి సంస్కృతి. ఈ విశాల విశ్వంపై ఆయా నేలల్లో బతుకుతున్న మానవ సమూహాలు అక్కడి కాలమానం, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా వారి ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు ఏర్పరుచుకుంటాయి. పెళ్లి తంతు, పిల్లలకు నామకరణం, మృతుల అంతిమ యాత్ర, ఆస్తి పంపకాలు.. ఇలా ఎన్నో అంశాలు తమవైన రీతిలో రూపొందించబడ్డాయి.అవి జాతి ఐక్యతకు, గుర్తింపుకు సూత్రాలుగా పనికొస్తున్నాయి. ఒకే మాటలో చెప్పాలంటే అదే వారి సంస్కృతి. ఎవరైనా ఒక మానవ సమూహాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలంటే ముందు వారి సంస్కృతిని సంకర పరచాలి. వారు నమ్మే గురువులతో కొత్త పాఠాలు చెప్పాలి. ఇప్పుడు దక్షిణాదిపై ఆర్య సంస్కృతి అదే పంజాను విసురుతోంది.ప్రత్యేకంగా గత పదేళ్లుగా దేశమంతా ఆర్య సంస్కృతిని విస్తరింపజేసే ప్రయత్నం తీవ్రంగా సాగుతోంది. పాలక బిజెపి ఆయా సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. కాంగ్రెస్ పాలన కుటుంబ ఆధిపత్యంలో కొనసాగుతున్న ఉత్తర, దక్షిణ భారతాల మధ్య వైషమ్యాల, తారతమ్యాల రేఖలు గీయలేదు. సాంస్కృతిక భేదభావాలు తెరపైకి వచ్చేవి కావు. అందుకే కాంగ్రెస్ పోరాట భావనని ఇప్పటికీ దక్షిణాది రాష్ట్రాలు నమ్ముతున్నాయి. ప్రస్తుత కేంద్ర పాలన లక్ష్యమే హిందుత్వ భావజాలాన్ని దేశవ్యాప్తంగా పాదుకొల్పడమే అన్నట్లుగా ఉంది. తమ మతపర విధానాలను పాటించకపోతే హిందూ సమాజంలో గుర్తింపు, పలకరింపు ఉండదనే భయం కింది వర్గాల్లో కూడా చొచ్చుకుపోతోంది.మోడీ లేకపోతే ఈ దేశం, తమ మతం ఏమైపోతుందో అనే బెంగ హిందువుల్లో కొత్తగా గూడు కట్టుకుంటోంది. దేశంలో నిరుద్యోగిత, పేదరికం, మత అసహనం పెరిగిపోతున్నా తమ మతం గొప్పగా ఉంటే సరిపోతుంది అనే భావన సాధారణంగా ప్రజల్లో వ్యాపిస్తోంది. మతమంటే ఓ ఐడెంటిటీ అని మాత్రమే భావించే దక్షిణాది ప్రజల్లో కూడా మెల్లమెల్లగా ఆర్యదనే భావన వ్యాపించడం స్పష్టంగా కనబడుతోంది. నిజానికి బిజెపి భావజాలమంతా ఉత్తర భారతంలో పుట్టిందే. ఉత్తర భారతీయుల జీవన సరళి, నమ్మకాలు, విశ్వాసాలను అది ప్రతిబింబిస్తుంది. దక్షిణాది ప్రజలు కొలిచే దేవుళ్ళు, వారి నమ్మకాలు, పండుగలు, మొక్కులు తీర్చడాలు పూర్తిగా వేరు. భిన్న ఆచారాల అవలంబన వల్ల 'దక్షిణ'లో బిజెపికి ఆదరణ లభించకపోవడం సహజమే. అయితే దీనికి విరుగుడుగా చర్యలు ఇప్పటికే మొదలయ్యాయి. నేటి ఆధునిక జీవనానికి ఆర్య సంస్కృతియే అసలైన అలంబన అనే భ్రమల ప్రచారం సాగుతోంది. ఆ వలలో చిక్కిన దక్షిణాది ప్రజలు ఆర్య సంస్కృతి పాటించే విధానాలపై మోజు పెంచుకుంటున్నారు.నాదులకు పూజలు చేసే విధానం దక్షిణాదిన అంతగా లేదు. గోదావరి ప్రవహించే పరిసర గ్రామాల్లో నదిలో తెప్పలు ఆచారంలా కనబడుతుంది. అయితే బ్యారేజీలు కట్టినాక ప్రభుత్వాలు ఇక్కడ కూడా నదులను పూజించడం మొదలైంది. పళ్లెంలో చీర, సారె, పూలు, గాజులు పెట్టి నీళ్లలో వదిలి దండం పెట్టడం ప్రభుత్వ కార్యక్రమంగా మారిపోయింది. ఇలా చేస్తే ప్రజలు తమను ఆదరిస్తారనే ఆలోచనే ఆర్య భావజాలానికి బానిసత్వాన్ని సూచిస్తుంది. ఇలా చేయకపోతే ప్రజల మనసును, ఓటును ఎవరో లాగేసుకుంటారనే భయం మిగితా పార్టీల్లో మొదలైంది.యజ్ఞాలు, యాగాలు ఆర్య సంస్కృతిలో భాగమే. దక్షిణం వైపు ఋషులు కనిపించరు. రాజ్యవిస్తరణకు అశ్వమేధయాగం చేపట్టినట్లు ఇప్పుడు రాజకీయ నేతలు చాటుకో నేటికో ఎన్నికల్లో తమ గెలుపు కోసం ఏవేవో యాగాలు మొదలుపెట్టారు. ఆర్య సంస్కృతికి ప్రతినిధులుగా ఇక్కడ కొనసాగుతున్న పీఠాధిపతులు వీటికి నేతృత్వం వహిస్తున్నారు. ఇంతకాలం ఇవేవీ లేకుండానే గెలుపోటములు చూశాం కదా అనే విచక్షణ కోల్పోవడం కూడా ఉత్తరాది సంప్రదాయాలకు తల ఒగ్గడమే. వ్యవసాయానికి ఎద్దులను, పాల కోసం బర్రెలను పెంచడం మట్టుకే ఇక్కడి ప్రజలకు తెలిసిన పశు సంపద అవసరాలు. పొలాల అమావాస్య లాంటి పండుగలు జరిగే చోట ఎద్దులను అలంకరిస్తుంటారు. ఆవును పూజించడం, దాని పేడను పవిత్రంగా భావించడం, గోమూత్రాన్ని సేవించడం ఉత్తరాదిలో కనబడే ఆచారం. ప్రత్యేకంగా గోవులను ఒకచోట చేర్చి దాణా పెడుతూ వాటిని దైవ స్వరూపంగా భావించి సాకడం అక్కడి గోశాల విధానం. ఇప్పుడు దక్షిణాన కూడా గోశాలలు మొదలయ్యాయి.కాషాయం ఒక రంగు. ఆ రంగు బట్టలు, తలపాగా, జెండా ఇప్పుడు ఒక జాతి పేటెంట్‌గా మారిపోయింది. దక్షిణాది నగరాల్లోకి వలస వచ్చిన ఉత్తరాది వ్యాపారులు ఈ సంస్కృతిని విరివిగా ప్రచారానికి తెచ్చారు. అన్ని రంగుల్ని ఒక్కలా ఆదరించిన దక్షిణాదిలో ఇళ్లపై కాషాయ జెండా కొత్తగా మారింది. పెళ్లిళ్లలో హోమాలు, దాండియా, మెహందీ ఫంక్షన్లు వచ్చేశాయి. హిందీ సినిమాల్లో కనబడే ఈ ఉత్తరాది వివాహ ఆచారాలు ఇప్పుడు ఇక్కడ కూడా ప్రాధాన్యతను సాధించాయి. వాలెంటైన్స్ డే రోజున పార్కుల్లో కనిపించే జంటలను వేధించడం, బలవంతంగా రాఖీలు కట్టడం ఎవరూ ఆపలేని దశకు చేరుకున్నారు.ద్రవిడ జీవన విధానం వల్ల హిందూ పురాణాలు, ఆచారాలను వ్యతిరేకించే అలవాటు తమిళ ప్రజల్లో పాతుకుపోయింది. ఉత్తరాది భాష, ఆచారాలు, సంస్కృతి అంటే వారికి పడదు. అందుకే సనాతన ధర్మం తిరోగమన చర్యగా డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ ధీమాగా భావించాడు. తన మాటను వెనక్కు తీసుకోనని కచ్చితంగా చెప్పాడు. రామాయణంలో రాముడు ఉత్తరాది, ఆర్య ప్రతినిధి అని, రావణుడు తమ జాతివాడని వారు నమ్ముతారు. కర్ణాటకలో ముస్లిం విద్యార్థిని హిజాబ్ ధరించి కళాశాలకు కొత్తగా వివాదస్పదమైంది.కోర్టు కూడా విద్యాలయాల్లో మత విశ్వాసాలు చెల్లవంది. సాధారణ పరిశీలన కావాలని రాద్ధాంతం చేయడం వెనుక దక్షిణాదిపై ఆర్య సాంస్కృతిక ఆధిపత్యమే కనబడుతుంది. ఈ మధ్య శామ్ పిట్రోడా మాటల్లో వచ్చిన భారతీయుల రంగురూపుల ప్రస్తావన పెద్ద వివాదంగా మారి చివరకు కాంగ్రెస్ పార్టీలో ఆయన పదవిని వదులుకోవలసి వచ్చింది. పిట్రోడా మాటను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆపాదించి ఎన్నికల ప్రచారంలో మోడీ లాభపడాలని చూశారు తప్ప పిట్రో డా మాటకు శ్యామరూపులు ఎవరూ బాధపడటం లేదు. నేల వేడిని బట్టి మనిషి రంగు ఏర్పడుతుంది. ఎవరి సంస్కృతి వారికి గొప్పది. ఇతరుల సంస్కృతులను గౌరవించడం కూడా సంస్కృతిలో భాగమే అనే అవగాహన అందరికీ శ్రేయస్కరం.

## ఆస్తికోసం దారుణం..

ఖమ్మం,ఖమ్మం జిల్లాలో దారుణం జరిగింది. ఆస్తి కోసం ఓ వ్యక్తి తన తల్లి, ఇద్దరు కూతుళ్లను హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు తల తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను హత్య చేశాడు. తన పేరుపై ఆస్తి రాసివ్వలేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ (60)ను గొంతు నులిమి హతమార్చాడు. అనంతరం ఇద్దరు కుమార్తెలు నీరజ (10), ఝాన్సీలను చంపి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు.

# సుచిత్ర పరిధిలో భూ వివాదం

మేడ్చల్,మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని ఆ 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో నెలకొన్న భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేశారని.. దాన్ని తొలగించాలని తన అనుచరులను ఆదేశించారు. తనది, తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అయితే, మల్లారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు బారికేడ్లు, ఫెన్సింగ్ లను తొలగిస్తుండగా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి సద్దిచెప్పేందుకు యత్నించారు. వివాదంలో ఉన్న భూమిలో ఘర్షణకు దిగొద్దని పోలీసులు మల్లారెడ్డి సహా, మరో వర్గానికి సద్దిచెప్పారు. అయితే, తన భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసులతో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. 'నాపై కేసు పెడితే పెట్టుకోండి. నా స్థలాన్ని నేను కాపాడుకుంటా' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్ తొలగించారు. కాగా, గతంలో ఈ భూమి తమదేనంటూ 15 మంది వచ్చారు. 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామని.. కోర్టు తీర్పు కూడా తమకు అనుకూలంగా వచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి అనుచరులు తమను బెదిరిస్తున్నారని 15 మంది ఆరోపిస్తున్నారు. అయితే, ఈ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరు వర్గాలకు సూచించారు. 14 ఏళ్ల కిందటే తాము ఈ ప్రాపర్టీ తీసుకున్నామని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. '2 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి అన్నీ డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే, ఇదే సర్వే నెంబర్ లో తమకు భూమి ఉందంటూ కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారు. 8 ఏళ్ల నుంచి కోర్టులో కేసు నడుస్తుంది. వారు 4 ఎకరాల 26 గుంటలు ఉన్నాయని చెబుతున్నారని.. డాక్యుమెంట్లు ఉంటే సర్వే చేయించుకోమని చెప్పాం. అయినా దౌర్జన్యంగా రాత్రికి రాత్రే మా భూమిలో షెడ్లు కూలగొట్టి ల్యాండ్ కబ్జా చేసేందుకు యత్నించారు. రౌడీలను పెట్టి దౌర్జన్యం చేయాలని చూస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మా భూమిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాం. అన్నీ డాక్యుమెంట్లు చెక్ చేసుకోవాలని చెప్పాం. దీనిపై కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేస్తాం.' అని మల్లారెడ్డి చెప్పారు. అయితే భూ వివాదానికి సంబంధించి మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు భారీగా చేరుకోగా.. పోలీసులు వారిని నిలువరించారు.

# రాజకీయాలకూ ఓ హద్దు ఉండాల్సిందే !

న్యూఢిల్లి, జకీయాల్లో అధికారమే అంతిమ లక్ష్యంగా రాజకీయ పార్టీలు అన్నీ పని చేస్తున్నాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. విభిన్నంగా ఎదిగిన బిజెపి కూడా ఇప్పుడు అధికారమే లక్ష్యంగా పనిచేస్తోంది. అన్నా హజారే మద్దతులో అవినీతి వ్యతిరేకతే అంశంగా రాజకీయాల్లో అడుగు పెట్టిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ కూడా తన మూలాలను మరచిపోయారు. అవినీతి కాంగ్రెస్ అంటూ విమర్శించిన కేజ్రీవాల్ ఇప్పుడు అదే కూటమి లో చేరిపోవడమే గాకుండా...ఇండియా కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. అంతేకాదు లిక్కర్ కేసులో జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ చర్యలను ఇప్పుడు సామాజికవేత్త అన్నాహజారే కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అవినీతికి అంటకాగే వారిని పాలన నుంచి దూరం పెట్టాలని పిలుపు నిచ్చారు. అయినా కేజ్రీవాల్ తన పద్దతిని మార్చుకోలేదు. తన సిద్ధాంతానికి విరుద్ధంగా అవినీతి పార్టీలతో జతకట్టారు. ఆయన సిఎం కావడానికి ఉపయోగపడ్డ అవినీతి రహిత విధానాలను పక్కన పెట్టారు. మోడీని ఢీకొట్టాలి..ప్రధాని పదవిని చేపట్టాలన్న దుర్మార్గపు ఆలోచనతో అవినీతి ఊబిలో ఇరుక్కుపోయారు. లిక్కర్ కేసులో పీకల్లోతు కూరుకుపోయి..తీహార్ జైలుకు వెళ్లారు. అంతకుముందు ఇడి విచారణను కూడా ధిక్కరించారు. అయితే మోడీ ఎప్పటినుంచో కేజ్రీవాల్‌ను బొక్కలేయడానికి చూస్తున్నారు. ఎక్కడ దొరుకుతారా అని చూస్తున్నారు. ఇక లిక్కర్ కేసులో దొరకడం ఆలస్యం ఇడిని ప్రయోగించి బొక్కలో వేయించారు. ఎన్నికల్లో ఎక్కడా ప్రచారం చేయకుండా పోయిన తరుణంలో సుప్రీం దయతో కేజ్రీవాల్ బయటకు వచ్చారు. జూన్ 1న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా పూర్వ నేపథ్యం. ఇప్పుడు తాజాగా కొన్ని ఘటనలు చోటుచేసు కున్నాయి. కేజ్రీవాల్ జైలు నుంచి వచ్చాక ..ఓ కామెంట్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక తాను జూన్1న తిరిగి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రకటించారు. దీనిని తాజాగా ఇడి కూడా సుప్రీంలో సవాల్ చేసింది. అయితే ఈ వ్యాఖ్యలను పట్టించుకోబోమని కూడా సుప్రీం తేల్చింది. తాము అన్నీ ఆలోచించే బెయిల్ ఇచ్చామని చెప్పింది. ఇదే విషయంలో కేంద్ర హోంమత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ఒకప్పుడు గుజరాత్‌లో మంత్రిగా ఉన్న వ్యక్తి మోడీతో కలసి దేశంలో ఇప్పుడు చక్రం తిప్పుతున్నారు. హోంమంత్రిగా ఉన్న అమిత్ షా కేజ్రీవాల్ విషయంలో చేసిన వ్యాఖ్యలను సుప్రీం కూడా తప్పుపట్టేలా వ్యాఖ్యలు చేసింది. అధికారం, పార్టీ బలం చూసుకొని షా అదుపు లేకుండా మాట్లాడడం విస్మయానికి గురిచేస్తోంది. కేంద్రంలో బాధ్యత గల పదవిలో ఉంటూ దేశ ప్రధానికి కుడి భుజంగా పేరున్న అమిత్ షా ఏకంగా సుప్రీం కోర్టు ఆదేశాలు, తీర్పునే ప్రశ్నించే విధంగా మాట్లాడడం పట్ల న్యాయరంగ నిపుణులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలపై అమిత్ షా అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం ఆయన అధికార అహానికి నిదర్శనంగా ఉందనే వ్యాఖ్యలూ వెల్లువెత్తుతున్నాయి. మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు వచ్చే నెల ఒకటో తేదీ వరకు పలు రకాల షరతులతో న్యాయమూర్తులు ఈ బెయిల్ మంజూరు చేశారు.

# జడివానలూ ఓ సవాలే!

తెలంగాణలో గత పది రోజుల్లో రెండుసార్లు కురిసిన కుంభవృష్టి రాబోయే వర్షాకాలం ఎలా ఉంటుందో తేటతెల్లం చేసింది. ఇక రోజూ కుంభవృష్టి కురిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఈసారి వానలు అసాధారణంగా కురుస్తాయనీ, పరిస్థితి నింగీ నేల ఏకమయ్యేలా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే పలు దఫాలుగా హెచ్చరికలు జారీ చేసింది. దీనికి లా నినా ప్రభావమే కారణమని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వాతావరణ మార్పుల కారణంగా పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే పరిణామాల కారణంగా సంభవించే నినో, లా నినాల వల్ల ప్రకృతిలో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటాయి.ఎల్ నినో వల్ల అత్యధిక ఉష్ణోగ్రతలు, కాటకాలు చోటు చేసుకుంటే, లా నినా వల్ల అతివృష్టి, వరదలు స్థిరకరాయి. గత ఏడాది ఫిబ్రవరిలో మొదలైన ఎల్ నినో కారణంగా చాలినన్ని వర్షాలు కురవకపోగా, ఈ ఏడాదిలో ఎంతమంది మండిపోయాయో అందరికీ అనుభవంలోకి వచ్చింది. ఒకప్పుడు గల్ఫ్ దేశాల్లో మాత్రమే నమోదయ్యేవని అందరూ చోద్యంగా చెప్పుకునే 50 డిగ్రీలను ఈసారి భారతీయులూ చవిచూశారు. ఒకవైపు మండుటెండలు, మరోవైపు తాగేందుకు గుక్కెడు నీరు దొరక్క ఈ వేసవిలో జనం అల్లాడిపోయారు. ఇలాంటి ఈసారి నైరుతి రుతు పవనాలు భారీ వర్షాలను మోసుకొస్తాయన్న కబురు వినడానికి బాగానే ఉన్నా, వాటిని ఎంతమాత్రం తట్టుకోగలమనే ప్రశ్న తలెత్తుతోంది.జూన్ –ఆగస్టు నెలల మధ్య లా నినా ఏర్పడే పరిస్థితులు 49 కంటే ఎక్కువ కాలం ఉన్నట్లు అమెరికాకు చెందిన క్లైమేట్ ప్రిడిక్షన్ సెంటర్ ఆఫ్ ది నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫెరిక్ అడ్మినిస్ట్రేషన్ అంచనా కట్టింది. ప్రస్తుతం బలహీనపడిన ఎల్ నినో నైరుతి రుతుపవనాల రాకతో కనుమరుగై, లా నినా పుంజుకుంటుంది. దీని ప్రభావం జూన్– సెప్టెంబర్ మాసాల మధ్య దేశంలో 80 శాతం 87 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతుందని భారతీయ వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ అంచనాలు వాస్తవిక రూపం దాల్చితే, గత ఎనిమిదేళ్లలో ఇదే అత్యధిక వర్షపాతం. గతంలో లా నినా 2022 వర్షాకాలంలో పెను ప్రభావం చూపించిన సంగతి ఈ సందర్భంగా. అప్పట్లో అక్టోబర్ వరకూ విస్తారంగా వర్షాలు కురవడమే కాకుండా దేశవ్యాప్తంగా ఆరు శాతం అదనపు వర్షపాతం నమోదైంది. సకాలంలో వర్షాకాలం ప్రారంభమై, సమృద్ధిగా వర్షాలు కురవడం అన్నదాతలకు శుభసూచకమే అయినా మితిమీరిన వర్షాలు పంటలకు చేటు చేయడంతోపాటు జనజీవనాన్ని అతలాకుతలం చేయడంలో సందేహం లేదు.

బ్రెజిల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి

వాతావరణ శాఖ హెచ్చరికలను నిజం చేస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు



దేశంలోని పలుచోట్ల ఇప్పటికే కురిసిన భారీ వర్షాలు మునుముందు పరిస్థితి ఎలా ఉంటుందో రుచి చూపించాయి. చిన్నా చితకా వర్షాలకే నగరాలు చెరువులుగా మారే పరిస్థితి భాగ్యనగరవాసులకు అనుభవైకవేద్యమే. ఇక ఉరుములు, పిడుగులతో కుండపోత వర్షం పడుతుంటే, నగర జీవనం నరకప్రాయంగా మారుతుంది. నాలుగు వందల ఏళ్లనాటి భాగ్యనగరంలో డ్రైనేజీ వ్యవస్థ పునర్నిర్మాణానికి ఇంతవరకూ సరైన చర్యలు లేవు. చెరువులను ఆక్రమించి, మూసీ కాల్వగట్లను కబళించి అక్రమ కట్టడాల కారణంగా వరద నీరు పోయే మార్గం లేక ఎక్కడికక్కడ నిలచిపోతోంది. అక్రమార్కులు నాలాలను సైతం వదలకుండా ఇళ్లు నిర్మాణం రోజులివి. మొన్నటి భారీ వర్షానికి బంజారాహిల్స్ లోని నాలాపై రక్షణ గోడ కూలిపోవడంతో రోడ్డు తెగిపోయి, అక్కడికి దూరం ట్రాఫిక్ నిలచిపోయిన సంగతి గుర్తుండే ఉంటుంది.

భారీ–వర్షాలు

వాతావరణ శాఖలు జారీ చేస్తున్న హెచ్చరికలను తీసుకోవడానికి ముందుగానే తగిన జాగ్రత్తలను తీసుకోవడం చాలా అవసరం. డ్యామ్‌లు, రిజర్వాయర్ల పరిస్థితిని సమీక్షించి, వరద నీటి నిర్వహణను సరిగ్గా చేపట్టాలి. డ్రైనేజీలకు, మ్యాన్ హోళ్లకు మరమ్మతులు చేయకపోవడానికి నీరు నిల్వ ఉండిపోయే ప్రదేశాల్లో సిబ్బందిని మోహరించి వరద నీరు డ్రైనేజీలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. అనుమతి లేని హోర్డింగుల తొలగింపుకు చర్యలు చేపట్టాలి. ముంబయిలో పెనుగాలకు విరుచుకుపడిన హోర్డింగ్ 16 మంది నిండు ప్రాణాలను బలిగొన్న దుర్ఘటనను గుణపాఠంగా తీసుకుని పాలకులు తగిన చర్యలు తీసుకోవాలి.

# గృహనిర్మాణ రంగానికి గడ్డుకాలం

న్యూఢిల్లీ, కేంద్రం జిఎస్టీపై తీసుకుంటున్న కఠిన చర్యలు కారణంగా నిర్మాణరంగం పూర్తిగా సంక్షోభంలో పడింది. సామాన్యులు అసలు ఇల్లు కొనాలన్న ఆలోచనలో లేరు. ప్రభుత్వాలు కట్టించే ఇంటి కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో డబుల్ ఇళ్లకు డిమాండ్ పెరిగింది.నిర్మాణరంగానికి అత్యంత కీలకమైన సిమెంటు, స్టీల్, పెయింట్లను మాత్రం విలాస వస్తువుల జాబితాలో ఉంచడం వల్ల నిర్మాణ రంగం కుదేలయ్యింది. సామాన్యులు ఇంటిని కట్టుకునే అవకాశం లేకుండా చేశారు. అలాగే ఇప్పుడు తెలంగాణలో భూముల ధరలు పెంచడం, రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు కూడా మరింత భారం కాబోతున్నది. ధరాఘాతం కారణంగా కొనుగోలు శక్తి నశించింది. అందువల్ల పేదలు తమకు కూడా ఓ ఇల్లు కావాలని సర్కార్ వైపు చూస్తున్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లకోసం ఆశపడుతున్నారు. సొంత జాగా ఉన్న వారికి ఐదులక్షల సాయం ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి దానిని పెంచుతారేమో అన్న ఆశలో ప్రజలు ఉన్నారు. ఎపిలోనూ జగనన్న కాలనీలతో హడావిడి జరిగింది. గృహనిర్మాణ రంగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తే తప్ప సామాన్యుల ఇంటికల నెరవేరదని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. సిమెంట్, స్టీలు, గృహసంబంధ వస్తువులపై జిఎస్టీ 18 శాతం జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. హైదరాబాద్ లాంటి నగరంలో కోటి లేనిదే ఓ డబుల్ బెడ్రూమ్ ఫ్లాట్ రావడం లేదు. పేదలు, మధ్యతరగతి వారికి గృహ నిర్మాణం భారం అయ్యిందన్న ఆందోళనలను జిఎస్టీ మండలి పక్కన పెట్టింది. పన్ను అధికమయితే నల్లబజారు బెడద కూడా పెరుగుతుందని వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. భవన నిర్మాణ రంగ వస్తువులపై తలకు మించిన పన్ను వేయడం వల్ల దాని భారం నేరుగా ప్రజలపై పడుతుంది. ఇల్లు కొనుక్కోవాలన్న తపనలో ఉన్న వారికి మరింత భారం అవుతోంది. పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సరళతరం చేయాలని, జిఎస్టీ నెట్‌వర్క్‌లో ఉన్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నా పట్టించుకోకుండా పెద్ద ధోరణితో ముందుకు సాగడం కారణంగా విపరీత పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. పెట్రోలు, డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనం, ముడి చమురును కూడా జిఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ప్రజలతో పాటు పార్టీలు కూడా కోరుతున్నారు. పెట్రోలియం ఉత్పత్తులను, ఆల్కహాల్‌ను జిఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక విధానం ఉండాలని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా మూడు రకాల రిటర్నులు సమర్పించే బదులు, మూడు నెలలకు ఒకసారి సమర్పిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. అయితే గృహనిర్మాణం పై పన్నులు తగ్గించకపోవడం సరికాదు. దీనిపై తక్షణం పునరాలోచన చేయాలి. దీనిపై ఆదాయాన్ని ఆశించడంతో గృహనిర్మాణ రంగం కుదేలు అవుతోంది. ఇకపోతే చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై భారం మోపకూడదని, అసంఘటిత రంగాన్ని తొక్కిపెట్టకూడదని పలువురు పేర్కొంటున్నారు. నిర్మాణరంగంతో పాటు, అనుబంధ రంగాల్లో 5శాతం పన్ను మాత్రమే ఉంటే సామాన్యులకు మేలుకలుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే ఇప్పటికైనా ఇలాంటి వస్తువులపై పన్ను భారం తగ్గించకుంటే దేశంలో గృహనిర్మాణ రంగం కేవలం పెద్దలకు మాత్రమే ప్రత్యేకమని చెప్పుకోవాల్సి వస్తుంది. జిఎస్టీ మండలి చేసిన సిఫార్సులు మన పౌరులకు మరింత మేలు చేస్తాయన్న వాదనను కేంద్రం బయట పడాలి. జిఎస్టీని బలోపేతం చేస్తాయి. కేంద్రం అహంకారాన్ని విడిచిపెట్టి తప్పు దిద్దుకోవాలని, దేశ ప్రజలు చెబుతున్న విషయాన్ని వినాలి. ప్రభుత్వం చిన్న మధ్య తరహా వ్యాపారాల వెన్ను విరిచిందని, లక్షలాది ఉద్యోగాలను పోగొట్టిందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. సర్వమంత్రం అయిన జిఎస్టీ ఓ రకంగా ప్రజల నిత్య జీవితాల్లో చీకట్లు నింపుతోందని ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# రాజకీయ డ్రామాలను కట్టిపెట్టాలి

న్యూఢిల్లీ, బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడడం లేదు. ఎందుకంటే 370 ముసుగులో రాచరికం అనుభవించిన నేతలు ఇప్పుడు అక్కడ ప్రజలు స్వే÷–ఛా వాయువులు పీల్చుకోవడం జీర్ణించుకోవడం లేదు. అందరు కాకున్నా కొందరికి ఈ చర్య గిట్టుబాటు కాని వ్యవహారంగా కూడా ఉంది. అలాగే ఏకపక్ష రాజకీయం లేకుండా చేసింది. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను ఆదినుంచీ గండికొట్టారు.అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలకు తోడు మెహబూబా ముఫ్తీ, అబ్దుల్లాలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు. అక్కడి ముఫ్తీలు,అబ్దుల్లాలే ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచు కోవాలి. 370 రద్దుతో హురియత్ నేతలకు స్థానం లేకుండ పోయింది. అలాగే అక్కడి నుంచి తరిమివేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెదధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటు వాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం వచ్చింది. అలాగే మెల్లగా ఇక్కడినుంచి తరలి వెళ్లిన వారు కూడా వచ్చేస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని ఉగగ్రమూకలు పండిట్లను మళ్లీ లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతున్నారు. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరిం చడంలో చొరవ తీసుకున్న దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉన్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. ఇక్కడ శాంతి కోసం చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఇక్కడ తీవ్రవాదులు ఎగదోస్తూ చిచ్చు రేపుతున్నారు. రాజకీయ లబ్ధికి వీటిని ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి.

# మోడీ వల... జనం గిలగిల !

న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. మరో మూడు విడతల్లో ఎన్నికల ప్రహసనం ముగియ నుంది. ప్రచారంలో నేతలు పరస్పర ఆరోపణలు, నిందలు వేసుకుంటున్నారు. కానీ ఎక్కడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరగడం లేదు. అధికార బిజెపి ఈ విషయంలో ముందున్నది. ఎక్కడా పెరుగుతున్న ధరల గురించి గానీ, నిరుద్యోగం, జిఎస్టీ భారం తదితర అంశాలను ప్రస్తావించడం లేదు. ప్రభుత్వరంగ సంస్థ అమ్మకాలపైనా ఇప్పుడు మాట్లాడడం లేదు. అందరినీ వంచించి, కాంగ్రెస్‌ను తిడుతూ మోడీ ద్వయం కాలక్షేప ప్రచారాలు చేస్తున్నారు. వారి ప్రచారానికి ప్రజలు ఓట్లేస్తారు. మోడీ హ్యాట్రిక్ సాధిస్తారు. కానీ మోడీ గెలిచినా..ఓడేది మాత్రం ప్రజలే అని గుర్తించాలి. ఈ క్రమంలో గతంలో స్విస్ బ్యాంక్‌లో దాచిన నల్లడబ్బు ను తెచ్చి ప్రజల అకౌంట్లలో వేస్తామని అన్నారు. ఏటా కోటి ఉద్యోగాలని అన్నారు.అలాగే ధరలను అదుపు చేస్తామని అన్నారు. అలాగే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి, వ్యవసాయాన్ని పండగ చేస్తామని అన్నారు. ఇవేవీ అమలు కాలేదు. అడిగితే సమాధానం లేదు. అయినా ప్రజలు అడగలేక పోతున్నారు. తాజాగా మోడీ మరో ప్రకటన చేశారు. అవినీతి కేసులకు సంబంధించి ఈడీ స్వాధీనం చేసుకున్న నోట్ల కట్టలపై ప్రధాన మంత్రి మోడి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సొమ్మంతా పేదలకే పంచిపెడతామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కొందరు వ్యక్తులు అధికార బలంతో తమ పదవులను దుర్వినియోగం చేసి పేదల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. ఆ డబ్బంతా తిరిగి వారికి చెందాలని కోరుకుంటున్నానన్నారు. ఇందుకోసం న్యాయబృందం సలహా కోరుతామన్నారు. చట్టపరంగా మార్పులు చేయాల్సి వస్తే దానికీ వెనుకాడబోమని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకున్న సొత్తును ఏం చేయాలో సలహా ఇవ్వాలని, ఇప్పటికే న్యాయవ్యవస్థను కోరామని ప్రధాని వెల్లడించారు. నిజంగా ఇంతకన్నా వంచన మరోటి ఉ ంటుందా..నిజానికి ఇది పట్టుబడ్డ డబ్బు. ప్రభుత్వానికి ప్రజలు రక్తం చిందించి జిఎస్టీ రూపంలో కడుతున్న డబ్బు గురించి మాట్లాడడం లేదు. మోడీ నిర్ణయాల కారణంగా నిర్మాణ రంగం కుదేలయ్యింది. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఒక్క ఫ్లాట్ కొనాలంటే కోటి రూపాయలు కావాలి. దానికి 5శాతం జిఎస్టీ అంటే 5 లక్షలు కట్టాలి. స్టీలు, సిమెంట్ ధరలు ఆకాశం వైపు దూసుకుని వెళు తున్నా అడ్డుకోవడం లేదు. కందిపప్పు 175 రూపాయాలకు కిలో అయ్యింది. పెసరపప్పు 150గా ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే ధరలు దాడులు చేస్తున్నారు. అయినా ఈ విషయాలను ప్రధాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. ధరలను అదుపుచేసే పనితనది కాదన్నట్లుగా పాలన సాగించారు. పదేళ్లుగా ధరలదాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ఇలా ధరలదాడిని అరికట్టకుండా..ఇడి డబ్బులను పంచిపెడతానని కొత్తగా మభ్య పెట్టడం దారుణం కాక మరోటి కాదు. ఇవన్నీ చేయకుండానే మూడోసారి గెలుపు తమదేనని కోరుకుంటున్నారు. . 400 సీట్లు గెలుస్తామని ప్రజలే తమలో విశ్వాసం నింపారనీ.. వాళ్ల దృక్పథం తనకు తెలుసునన్నారు. 2019 ఎన్నికల నుంచే తమ కూటమికి 400 స్థానాల మెజార్టీ ఉందని చెప్పారు. ఈసారి 400 మార్క్ దాటాలని తమ నేతలకు చెప్పాం అని మోడి వివరిస్తున్నారు. ఇకపోతే సార్వత్రిక ఎన్నికల సమరం కీలక దశకు చేరుకున్న క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయన హోదాను సైతం మరిచి యాట్లాడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎస్పీతో కూడిన విపక్ష ఇండియా ఫోరం గెలిస్తే అయోధ్యలో



రామమందిరాన్ని బుల్డోజర్‌లతో కూల్చివేస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. గతంలో బిజెపి అగ్రనేతలు వాజ్‌పేయ్, అద్వానీలు ఇలా దిగజారి ఎప్పుడూ మాట్లాడలేదు. ఓట్ల కోసం మోడీ పడుతున్న తాపత్రాయనికి ఇది పరాకాష్టగా చూడాలి. 'ఇండియా' కూటమి విజయం సాధిస్తే అయోధ్య రాముడు మళ్లీ టెంట్‌లోకి మారతాడని ఆరోపించారు. ఇలాంటి ప్రచారాలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచించాలి. కరోనా అనంతరం ప్రజల బాధలు వర్ణనాతీతంగా ఉన్నా మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ చాయ్ అమ్మిండన్న వాదనే తప్ప ఆయనకు సామాన్యుల కష్టాలు పట్టడం లేదు. పెట్రో ధరలతో దాడి చేస్తూ మోడీ సుద్దులు పలుకుతున్నారు. పెట్రో ధరలతో అన్ని రకాల ధరలు పెరిగి సామాన్యులు బతకడం భారంగా మారింది. ప్రజలు నెత్తీనోరూ మొత్తు కుంటున్నా.. మోడీ తీరులో చలనం రావడం లేదు బిజెపి అధికారంలోకి వస్తే మార్పు వస్తుందనుకుంటే పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మోడీ, అమిత్ షాల ద్వయం పాలన సాగుతోంది. బిజెపిలో పెద్దరికం లేకుండా చేసి నిరంకుశ పాలనతో భారత్‌ను ఆర్థికంగా అధోగతి పాల్జేస్తున్న తీరు క్షంతవ్యం కాదు. ఇకపోతే ఏ పన్ను విధించినా అది నేరుగా ప్రజలపైనే పడుతుందని, దానివల్ల ప్రజలు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అని గుర్తించకుండా కేవలం జిఎస్టీ పరమౌషధం అన్న విధంగా ప్రచారం చేస్తూ వచ్చి ప్రజల నడ్డి విరిచారు. భారతదేశంలాంటి దేశంలో 18శాతం జిఎస్టీ అవసరమా అన్న ఆలోచన చేయడం లేదు. కేవలం 5శాతం సరిపోతుందని, అప్పుడు ఎక్కువ మంది జిఎస్టీ పరిధిలోకి వచ్చే అవకాశాలు పెరుగు తాయని, ఆర్థిక నిపుణులు మొత్తుకుంటున్నా పట్టించుకోని మోడీ సర్కార్, జిఎస్టీ గురించి చంకలు గుద్దుకుంటే సరిపోదు. అతిపెద్ద ఆర్థిక సంస్కరణ అంటున్న ప్రధాని మోడీ దివంగత ప్రధాని పివి నరసింహా రావు ఆర్థిక సంస్కరణలతో పోల్చుకోవాలి. ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రజలకు ఎలా చేరగలిగాయో ఆలోచన చేయాలి. పివికి భారతరత్న ఇచ్చామని చెప్పుకోవడం కన్నా ఆయన ఆచరించిన ఆర్థిక విధానాలను అనుసరించాలి. ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వసూలు చేసి ఓటుబ్యాంకు కోసం పథకాలు ప్రకటించి వాటికి ఖర్చు చేయడం మంచిది కాదు. మోడీ తన చౌకబారు విమర్శలను మానాలి. హుందాగా మాట్లాడాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో అదే చర్చ చేయాలి. ధరల అదుపునకు తీసుకోబోయే చర్యల గురించి ఎన్నికల్లో మాట్లాడాలి. ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలి. అది జరగనంతకాలం మోడీ హ్యాట్రిక్ సాధించినా ..ప్రజలు మాత్రం జీవితంలో ఓడిపోతారని గుర్తించాలి.

# జిల్లాల పునర్విభజనపై కసరత్తు?



హైదరాబాద్: తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలను కుదించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. దానికి అనుగుణంగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియగానే జిల్లాల పునర్విభజనపై కసరత్తు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్ర భుత్వం 10 ఉమ్మడి జిల్లాలను ఏకంగా 33 జిల్లాలుగా చేసింది. జిల్లాల విభజన అశాస్త్రీయంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం ఆరోపిస్తోంది. కొన్ని చోట్ల ఒక్కో జిల్లా ను 5 ముక్కలుగా చేయడంతో పాలనాపరం గా చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు సైతం ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు చేసిన డిమాండ్‌కు అనుగుణంగా జిల్లాలను అధికంగా గత ప్రభుత్వం ఏర్పా టు చేయడంతో ప్రస్తుత నిధుల సమస్య కూ డా ఇబ్బందిగా మారిందని కాంగ్రెస్ ప్రభు త్వం గుర్తించింది. ఇదిపాటు ఒక్కో ఎంపీ నియోజకవర్గ పరిధిని 3 నుంచి -4 జిల్లాలుగా చేయడంతో నిధుల ఖర్చు సమస్యగా మారిందని, స్థానిక పరిపాలనలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే జిల్లాలను పునర్విభజన చే పట్టాలనిప్రభుత్వం నిర్ణయించింది. అందుకే అసెంబ్లీ ఎన్నికల తరువాయి 10వతేదీన కొత్త జిల్లాలు, నవంబర్ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. దానికి అనుగుణంగానే సిఎం రేవంత్ రెడ్డి దానిపై కమీషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

జ్యుడీషియల్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం

కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజల ఇబ్బందులను అధిగమించేందుకు పునర్ వ్యవస్థీకరణ కోసం ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియగానే ఈప్రక్రియపై ప్రభుత్వం ఫోకస్ చేయనుంది. దీని కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నియోజకవర్గాల పునర్విభజన సమయంలో అప్పటి ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. అదే తరహాలో తెలంగాణలోనూ జ్యుడీషియల్ కమీషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం భావిస్తోంది. కమిటీ అందించిన జిల్లాల విభజనపై మార్గదర్శక నిర్ణయం సిఎం రేవంత్ రెడ్డి. జిల్లాల విషయంలో తమ ప్రభుత్వ ఆలోచనను అసెంబ్లీలో ప్రతిపాదించిన సభ్యులతో చర్చించి అనంతరం జిల్లాల కుదింపుపై నిర్ణయం తీసుకున్న సిఎం రేవంత్ రెడ్డి.

డీ లిమిటేషన్ ప్రకారం 1/3 జిల్లాలు

తెలంగాణలో మొత్తం పార్లమెంట్ నియోజక వర్గాలకు 17 కాగా, వాటికి డీ లిమిటేషన్ ప్రకారమైతే 1/3 జిల్లాలు పెరుగుతున్నాయి. అంటే 17ం6 =23 జిల్లాలు అవుతాయి. అలాకాకుండా జనాభా లెక్కల ప్రకారం చేస్తే 22 జిల్లాలు అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలకు ఉంది. అయితే జ్యుడీషియల్ కమీషన్ నివేదికతో పాటు నిధులకు అనుకూలంగా ఉండేలా చివరకు 22 లేదా 23 జిల్లాలను ప్రభుత్వం ఫైనల్ చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. అయితే అధికారులు మాత్రం పార్లమెంట్ నియోజక వర్గానికి చెందిన 17 జిల్లాలు ఉండగా దానికి అనుగుణంగా, 17లను ఎంపిక చేయడం వల్ల నిధులు, ఖర్చులకు కూడా ఇబ్బందులు ఉండవని జ్యుడీషియల్ నివేదికనే ఫైనల్ అని ప్రభుత్వం ప్రకటించినట్లుగా తెలిసింది. రానున్న రోజుల్లో ఒకవేళ 17 జిల్లాలు చేస్తే గొడవలు జరిగే అవకాశం ఉందని, రాజకీయంగా పార్టీలకు నష్టం జరిగే అవకాశం ఉందని కూడా ఆ వర్గాలను పరిశీలించడం విశేషం. అయితే జడిషీయల్ కమీషన్ నివేదిక వచ్చిన తరువాత అసెంబ్లీలో చర్చించి నిర్ణయం సిఎం రేవంత్ నిర్ణయించినట్లుగా.

రెండు జిల్లాల పేర్లను కూడా

కొత్తగా ఏర్పాటు చేసే ఒక జిల్లాకు (ఉమ్మడి జిల్లా జిల్లా) పివి నరసింహారావు పేరు పెడతామని, జనగాం జిల్లా పేరు సర్దార్ సర్వాయన్న గౌడ్ జిల్లాగా మారుస్తామని ఇప్పటికే కాంగ్రెస్ హామీ ఇవ్వడంతో ఆయా జిల్లాల ప్రజలు ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఉత్కంఠగా మారింది. గత ప్రభుత్వం ఆసిఫాబాద్ జిల్లాకు గోండు వీరుడు కొమురం భీం పేరు పెట్టగా, కొత్తగూడెం జిల్లాకు పుణ్యక్షేత్రం భద్రాచలం పేరు, భూపాలపల్లి జిల్లాకు తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ పేరు, గద్వాల జిల్లాకు శక్తిపీఠం జోగులాంబ పేరు, భువనగిరి జిల్లాకు పుణ్యక్షేత్రం యాదాద్రి పేర్లను పెట్టారు. ఈ అవకాశాలనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రెండు పేర్లను మార్చాలని నిర్ణయించినట్లు జిల్లాగా చూపిస్తుంది. అయితే, అందులో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని అదేవిధంగా వరంగల్ జిల్లాలో ఏదైనా ఒక జిల్లాకు భారత ప్రధాని పివి నరసింహారావు పేరును పెట్టాలని నిర్ణయించినట్లుగా ఉమ్మడిగా గుర్తించారు.

## ఎన్నికల్లో భారీగా నగదు, సొత్తు స్వాధీనం

న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికల వేళ ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున డబ్బులను పంచే పర్వం సాగుతున్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల క్రమంలో చేపట్టిన తనిఖీల్లో ఇప్పటివరకు రూ.8,889 కోట్ల మేర విలువైన నగదు, మాదక ద్రవ్యాలు, ఇతర తాయిలాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. జప్తు చేసిన సొత్తులో మాదక ద్రవ్యాలదే 45 శాతం వాటా అని, రూ.3,958 కోట్ల మేర డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. స్వాధీనం చేసుకున్న సొత్తులో నగదు రూపేణా రూ.849.15 కోట్లు, మద్యం (రూ.814.85 కోట్లు), మాదక ద్రవ్యాలు (రూ.3,958 కోట్లు), బంగారం, వెండి వంటి ఆభరణాలు (రూ.1,260.33 కోట్లు), ఇతర ఉచితాలు (రూ.2006.59 కోట్లు) ఉన్నట్లు ఈసీ తెలిపింది. మాదక ద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాల స్వాధీనంపై ఈసారి ప్రత్యేక దృష్టిసారించినట్లు పేర్కొంది. గుజరాత్ ఏటీఎస్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఇండియన్ కోస్ట్ గార్డులు కలిసి చేపట్టిన ఆపరేషన్లలో కేవలం మూడు రోజుల్లోనే రూ.892 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడినట్లు వెల్లడించింది. అత్యధికంగా గుజరాత్‌లో రూ.1,461.73 కోట్ల విలువైన ప్రలోభాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ నివేదికలో వెల్లడైంది. రాజస్థాన్ (రూ.1133.82 కోట్లు), పంజాబ్ (రూ.734.54 కోట్లు) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో రూ.301.75 కోట్లు, తెలంగాణలో రూ.333.55 కోట్ల సొత్తు జప్తు చేసింది.

# పోలవరం నిర్వాసితుల సమస్యలపై నిర్లక్ష్యం

ఏలూరు, పోలవరం నిర్వాసిత గ్రామాల్లో సమస్యలపై గత పదేళ్లుగా టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పట్టించుకోలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. ముంపు గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించకుండా మాయమాటలు చెప్తూ ముంపు గ్రామాలకు వస్తోన్న నాయకులను ప్రజలు ఎక్కడికక్కడే నిలదీయాలని పిలుపు నిచ్చారు. పోలవరం ప్రాజెక్టు వల్ల రంపచోడవరం నియోజకవర్గంలోని ఐదు ముంపు మండలాల ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారి కష్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం లేదని అన్నారు. నిర్వాసిత కాలనీలు సరిగాలేవని, కనీస సౌకర్యాలు కరువవ య్యారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కాఫర్ డ్యాం నిర్మాణం వల్ల దేవీపట్నం మండలంలోని అనేక గ్రామాలు మునిగి పోతాయని తెలిపారు. పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వాల్సి ఉందన్నారు. దీనిపై మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలోని వైసిపి, టిడిపి నిలదీయడం లేదని తెలిపారు. బిజెపి కపట నాటకాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. పునరావా సానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఉ పాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని శ్రీనివాసరావు విమర్శించారు. దీనిలో భాగంగా రెండు పూటల పని విధానాన్ని అమలు జరుపుతోందన్నారు. గిరిజన ప్రాంతంలో కూలీలు ఒక పూట పొలం పనులు చేసుకుంటూ మరొక పూట ఉపాధి పనులకు వెళ్తుంటారని తెలిపారు. వీరికి ఉపాధి పనులు ఎంతో ఆసరాగా ఉండేవని, ఇప్పుడు రెండు పూటలా ఉ పాధి విధానం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఉపాధి పనుల వద్ద కనీస సౌకర్యాలు లేవని తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల్లో 200 రోజులు పని దినాలు కల్పించాలని, ఒక పూట మాత్రమే ఉపాధి పనులు పెట్టాలని, కనీస వేతనం అమలు చేయాలని, పని ప్రదేశంలో అన్ని సౌకర్యాలూ కల్పించాలని డిమాండ్ చేశారు.

# అహంకారానికి దూరంగా ఉండాలి

తిరుపతి,చాణక్య నీతి ప్రకారం అహంకారానికి దూరంగా ఉండాలి. ఇది శత్రువుకు ప్రయోజనాన్ని అందిస్తుంది. అహంకారం కలిగిన వ్యక్తి తరచూ తప్పుడు నిర్ణయాలు తీసుకుంటాడు. అది ఆ తరువాత శత్రువుకు అవకాశంగా మారుతుంది. శత్రువు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాడు. అందుకే అహంకారానికి దూరంగా ఉండాలి. అహంకారం అనేది మనిషికి అతి పెద్ద శత్రువు.అందుకే చాణక్య నీతి ప్రకారం, ఆరోగ్యకరమైన మనస్సు ఆరోగ్యకరమైన శరీరంలోనే ఉంటుంది. ఎలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిరంతరం కృషి చేయాలి. ఆరోగ్యం విషయంలో ఎలాంటి అజాగ్రత్త ఉ ండకూడదు. తగిన ఆరోగ్యం ఉంటే పని సామర్థ్యం పెరుగుతుంది. శక్తియక్తులు పెంపొందుతాయి. శత్రువును ఓడించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. చాణక్య నీతి ప్రకారం సత్యాన్ని అంటిపెట్టుకునే మనిషి నీతినియమాలను అనుసరిస్తాడు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని కలిగివుంటాడు. అటువంటప్పుడు శత్రువు అతనికి భయపడతాడు. సత్యాన్ని అంటిపెట్టుకునే లక్షణాన్ని ఎప్పటికీ వదులుకోకూడదు. సత్యాన్ని ఎవరూ ఓడించలేరు. దీనిని పాటించేందుకు కొంత సమయం పట్టవచ్చు. కానీ చివరికి సత్యమే విజయం సాధిస్తుంది. ఈ విషయం ఎప్పటికీ మరచిపోకూడదు. చాణక్య నీతి ప్రకారం, శత్రువు మీ ప్రతి కదలికను, కార్యాచరణను నిశితంగా గమనిస్తూ ఉంటాడు. అటువంటప్పుడు మీ స్వల్ప అజాగ్రత్త కూడా అతనికి ప్రయోజనకరంగా మారుతుంది. మీరు శత్రువును ఓడించాలనుకుంటే, మీరు నిత్యం మీ చుట్టూ నమ్మకమైన వ్యక్తులను ఉంచుకోవాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, కఠినమైన క్రమశిక్షణ కలిగివుంటూ నీతి నియమాలను పాటించాలి.

# ఆలస్యంగా చర్యలు

ఆదిలాబాద్,ఆదిలాబాద్ టేకు కలపకు ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉ ండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అ క్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూ పాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలకు అక్రమంగా తరలిపోతుందన్న విమర్శలు ఉన్నాయి. అధికారుల కన్నుగప్పి స్మగ్లర్లు ఎల్లలు దాటిస్తున్నారు జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళ్లు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు. వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే స్మగ్లర్లు అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణుల ను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధన దాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడంతో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకు ని వదిలిపెట్టడంతోపాటు– ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజర్వు ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వు ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

# భూ వివాదంలో మల్లారెడ్డి వర్సెస్ అడ్లూరి లక్ష్మణ్



హైదరాబాద్,ఈ పేట్ బషీర్‌బాద్ పోలీసుస్టేషన్ పరిధిలోని సుచిత్రలో సర్వే నంబరు 82కు సంబంధించిన రెండున్నర ఎకరాల భూమి మాదంటే మాదని మాజీ మంత్రి మల్లారెడ్డి, అవతలి వర్గం వారు వాదిస్తున్నారు. తమ భూమిలో అక్రమంగా ఫెన్సింగ్ వేశారం టూ మల్లారెడ్డి అనుచరులు కంచెను కూల్చడం ఘర్షణకు దారి తీసింది. ఇరువర్గాలు పరస్పర ఫిర్యాదులతో ఉద్రిక్తతలకు దారి తీయగా రంగంలోకి దిగిన అధికారులు సర్వే నంబరు 82 భూమిలో సర్వే చేపట్టారు. బందోబస్తు మధ్య ప్రభుత్వ సరిహద్దులు గుర్తించే పనిలో పడ్డారు. సర్వే నంబరు 82లో ఉన్న భూమి మొత్తం తమదేనని మాజీ మంత్రి మల్లారెడ్డి చెబుతున్నారు. అందుకు సంబంధించిన ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ భూమిని 15 ఏళ్ల క్రితం కొనుగోలు చేశామన్నారు. ఈ భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని అన్నారు. అలాగే అందించిన ట్యాక్స్‌లు కడుతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి తనపట్ల వివక్ష చూపుతుందని చెప్పారు.ఎంఎల్ఎ అయిన తనకే భద్రత లేకపోతే సామాన్యులకు ఏం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమది తప్పుంటే ఆ భూమిని వాళ్లనే తీసుకోమని మాజీ మంత్రి మల్లారెడ్డి సవాల్ విసిరారు. ఇదే అంశంపై ప్రభుత్వ విప్, ధర్మపురి ఎంఎల్ఎ అడ్లూరి లక్ష్మణ్ స్పందించారు. తనతో పాటు ఆరుగురు కలిసి సుధామ నుంచి 2015లో భూమి కొనుగోలు చేసినట్లు స్పష్టం చేశారు. మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి భూ వివాదాన్ని కలిసి అడగ్గా వారు కనీసం స్పందించలేదని తెలిసింది. కాంగ్రెస్ పార్టీపై మాజీ మంత్రి తప్పుడు ప్రచారం. తన నిజాయతీని ముఖ్యమంత్రి వద్ద నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. 'నా అంత ధర్మాత్ముడు ఎవరూ లేరు. నీతిమంతుడు ఎవరూ లేరు. కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు అని మాజీ మంత్రి మల్లారెడ్డి చెప్పారు. మేడ్చల్ కోర్టులో 2016లో ఇంజెక్షన్ ఆర్డర్ వేశాము. మా భూమిపైకి మల్లారెడ్డి కుటుంబ సభ్యులు వచ్చి దౌర్జర్యం అక్కడ వేశాం. మాజీ మంత్రికి వచ్చిన రెండు వేల ఎకరాల భూమి ఎలా వచ్చిందో ప్రభుత్వానికి తెలపాల'ని ధర్మపురి ఎంఎల్ఎఅడ్లూరి లక్ష్మణ్ అన్నారు.

# నకిలీ విత్తన మాఫియా.. రైతులకు రక్షణగా ప్రభుత్వం చర్యలు

హైదరాబాద్, ఖరీఫ్ సీజన్ సమీపించిన నేపథ్యంలో నకిలీ విత్తన మాఫియా మరోసారి పడగవిప్పింది. ధనార్జనే ధ్యేయంగా కొందరు అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. వ్యవసాయశాఖ, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఏటా నకిలీ విత్తన మాఫియా బారిన పడి రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతూనే ఉన్నారు.పుడమిని నమ్ముకుని సేద్యం చేసే అన్నదాతలను ఏటా కల్తీ, నకిలీ విత్తనాలు నష్టాలకు గురిచేస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం మరో 15 రోజుల్లో వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నకిలీ విత్తనాలతో అక్రమార్కులు గ్రామాల్లో తిష్ట వేసినట్లు రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.ఏటా ఖరీఫ్ సీజన్‌లో పెద్ద ఎత్తున నకిలీ పత్తి, వరి తదితర విత్తనాలు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుంటూరు, కర్ణాటక నుంచి రాష్ట్రంలోకి డంప్ అవుతున్నాయి. అక్రమార్కులు భారీ దిగుబడి ఆశచూపి రైతులకు యథేచ్ఛగా నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు.ప్రధానంగా పొరుగు రాష్ట్రాలతో రాష్ట్రాన్న అనుసంధానం చేసే జాతీయ రహదారులకు చేరువలో ఉన్న పట్టణాలు, గ్రామాలు నకిలీ విత్తనాల డంప్‌లకు కేంద్రాలుగా మారుతున్నాయి. సరుకు రవాణా వాహనాల్లో గుట్టు చప్పుడు కాకుండానకిలీ విత్తనాలు తెలంగాణలో పెద్ద ఎత్తున వచ్చిపడుతున్నాయన్న ఆందోళన వ్యవసాయ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ఏటా ఖరీఫ్‌లో తెలంగాణలో ప్రధానంగా వరి, పత్తి, కంది, సోయా, మొక్కజొన్న తదితర పంటలు పెద్ద ఎత్తున సాగవుతుంటాయి. ఇందులో ఒక్క వరి పంటే కనీసం 60లక్షల ఎకరాల్లో సాగవుతోంది. ఇక పత్తి కనీసం 40లక్షల ఎకరాల్లో సాగవుతోంది. ఒక్క ఎకరా పత్తి సాగుకు 900 గ్రాముల విత్తనాలు కావాల్సి ఉంటుంది.గింజలు విత్తాక మొలవని చోట పోగుంటలను కలుపుకుని ప్రతీ ఎకరాకు కిలో విత్తనాలు అవసమవుతాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఒక్క పత్తి విత్తనాలే దాదాపు 45లక్షల కిలోల మేర అవసరం ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా చీడల దాడిని తట్టుకుని బీటీ రకం పత్తి తెలంగాణలోని రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు.అయితే బీటీ-2 రకం పత్తి విత్తనాలను రైతులకు అందించాల్సి ఉండగా నకిలీ విత్తన మాఫియా నిషేధించిన బీటీ-3 పత్తి విత్తనాలను రైతులకు అంటగడుతోంది. అయితే



ప్రభుత్వం నిషేధించినా బీటీ-3 పత్తి సాగుతో చీడపీడలు ఆశించవని రైతులను నకిలీ విత్తన మాఫియా మభ్యపెడుతోంది.దీంతో రూ.864కు వచ్చే సాధారణ బీటీ-2 రకం పత్తి విత్తనాలకు బదులు రూ.1500కు వచ్చే బీటీ-3 పత్తి విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. తీరా సాగు చేశాక బీటీ-3 విత్తనాలతో పంట దిగుబడిసరిగా రాకపోవడంతోపాటు ఆ విత్తనాల విష ప్రభావంతో రైతులు క్యాన్సర్ బారిన పడుతున్నారన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రతీ జిల్లాలో ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ టీంల ఏర్పాటు

మరో పది రోజుల్లో వానాకాలం సాగు ముమ్మరం కానుండడంతో గత అనుభవాల నేపథ్యంలో నకిలీ విత్తనాల సమస్యను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను రంగంలోకి దింపింది. నకిలీ విత్తనాలను అమ్మినవారిపై పీడీ యాక్టు కేసులు పెట్టేందుకు సిద్దమైంది.ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏటా నకిలీ పత్తి, సోయా,మొక్కజొన్న విత్తనాలను రైతులకు అంటగడుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ఈ విషయంలో రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.ప్రతీ జిల్లాలో ప్రత్యేకంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటయ్యాయి. ఈ టాస్క్‌ఫోర్స్ లోజిల్లా వ్యవసాయశాఖ అధికారితోపాటు తెలంగాణ సీడ్ అధికారి, ఇద్దరు ఏవోలు, పోలీసుశాఖ అధికారి ఉంటారు. ఈ నేపథ్యంలో ఈ వానాకాలంలోనైనా నకిలీ విత్తన మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందా..? అన్నది వేచి చూడాలి.

# విభజన సమస్యలకు 10 ఏళ్లు

హైదరాబాద్ : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తి కానున్నాయి. కానీ,ఆస్తుల విభజన, విద్యుత్ బిల్లుల బకాయిలు వంటి పలు సమస్యలు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ మధ్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయి. మరొక వైపు హైదరాబాద్‌కు జూన్ 2 నుంచి ఉమ్మడి రాజధాని హోదా ముగియనున్నది. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం, హైదరాబాద్ ఇక తెలంగాణకే చెందుతుంది. అధికార వర్గాల స మాచారం ప్రకారం, రెండు రాష్ట్రాల మధ్య చట్టంలోని షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో వివిధ సంస్థలు, కార్పొరేషన్ల విభజన పూర్తి కాలేదు. పలు ఏకాభిప్రాయం లేకపోవడమే అందుకు కారణం. ఎపి పునర్విభజన చట్టం ప్రకారం, 89 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లను తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందుపరిచారు. లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తనాల అభివృద్ధి కార్పొరేషన్, ఆంధ్ర ప్రదేశ్ వాటి రాష్ట్ర వ్యవసా య పారిశ్రామి క అభివృద్ధి కార్పొరేషన్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల వంటి ప్రభుత్వ ఆధ్వర్యంలో కంపెనీలు, కార్పొరేషన్లు ఉన్నాయి. చట్టం పదవ షెడ్యూల్‌లో ఎపి రాష్ట్ర సహకార యూనియన్, పర్యావరణ రక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ, ఎపి అకాడమీ అకాడమీ, సత్పరిపాలన కేంద్రం, ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ అకాడమీ 107 శిక్షణ సంస్థలు/ కేంద్రాలు ఉన్నాయి. విశ్రాంత ప్రభుత్వ అధికారి శీలా భిడే సారథ్యంలోని నిపుణుల కమిటీ షెడ్యూల్ 9, 10 సంస్థల విభజనపై సిఫార్సులు సమర్పించినా ఆ వ్యవహారం అపరిష్కృతంగానే ఉంది. విభజన తరువా త విద్యుత్ తరువాయి 10లోసరఫరాకు సంబంధించిన బకాయిల చెల్లింపుపై వివాదంలో రెండు రాష్ట్రాలు చికుకున్నాయి. తుది కోసి నిరీక్షిస్తున్న అంశాలలో ఉద్యోగుల బదలీ ఒకటి. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి కేటాయించిన మిగులు (144 మంది) తెలంగాణ ఉద్యోగులను తిరిగి తెలంగాణకు రప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తాము శనివారం (18న) ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఒక వినతిపత్రం సమర్పించినట్లు తెలంగాణ ఎన్‌జిఐఒల యూనియన్ హైదరాబాద్, అధ్యక్షుడు ఎం జగదీశ్వర్ ఆదివారం 'పిటిఐ'తో చెప్పారు.ఆ ఉద్యోగులు 2014 నుంచి ఏపీలో పని చేస్తున్నారు. మరొక ఉదాహరణ %ఎ% ప్రభుత్వ ఆధ్వర్యంలోని రోడ్ రవాణా సంస్థ ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడం. హైదరాబాద్‌లోని కార్పొరేషన్ ఆస్తులలో వాటాను ఎపి కోరిందని, అయితే టిఎస్ఆర్‌టిసి దానిని అంగీకరించలేదని టిఎస్ఆర్‌టిసి సీనియర్ అధికారి ఒకరు పిటిఐకి తెలిపారు. హెడ్‌క్వార్టర్స్‌కు షీలా భిడే కమిటీ ఇచ్చిన నిర్వచనం ప్రకారం ఆ ఆస్తులు తమకే చెందాలని టిఎస్ఆర్‌టిసి భావిస్తోంది. ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదలీ, పునరావాసం సామరస్యపూర్వకంగా పరిష్కరించవలసి ఉందని అధికారులను ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సమస్యలను తీసుకున్నారు. రెండు రాష్ట్రాల మధ్య రాజీ ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఇతర పెండింగ్‌లో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించే విధంగా వ్యవహరించాలని అధికారులతో ఆయన చెప్పారు. ఇతర



విషయాలతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యలు, ఇతర సంబంధిత వ్యవహారాలను చర్చించేందుకు శనివారం (18న) రాష్ట్ర క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పించింది.అయితే, లోక్‌సభ ఎన్నికలకు ప్రవర్తన నియమావళి దృష్ట్యా ఎన్నికల కమిషన్ (ఇసి) నుంచి రావలసిన అనుమతి శనివారం రాత్రి వరకు రానందున క్యాబినెట్ సమావేశం నిర్వహించలేకపోయారు. ఇసి అనుమతి పొందిన తరువాత క్యాబినెట్ సమావేశం నిర్వహణకు సిఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు నిర్ణయించారు. పూర్వపు యుపిఎ హయాంలో 2014 ఫిబ్రవరిలో పార్లమెంట్‌లోఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని ఆమోదించడంతో తెలంగాణ 2014 జూన్ 2న ఉనికిలోకి వచ్చినప్పుడు దశాబ్దాల తరబడి సాగిన డిమాండ్ నెరవేరింది. 2014 జూన్ 2 నుంచి పది సంవత్సరాల కాలానికి రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను చేశారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నగరం 2024 జూన్ 2 నుంచి తెలంగాణకే రాజధానిగా ఉంటుంది. హైదరాబాద్ రెండు రాష్ట్రాలకు 2024 జూన్ 2 వరకు ఉమ్మడి రాజధాని అయినప్పటికీ టిడిపి అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు ఎపి ముఖ్యమంత్రి అయినప్పుడు 2016లో ఆంధ్ర ప్రదేశ్ సచివాలయాన్ని, దాదాపు మొత్తం రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని ఎపిలోని అమరావతికి మార్చారు.అమరావతిని పర్యావరణ హిత ప్రపంచ శ్రేణి రాజధానిగా అభివృద్ధి చేయడానికి చంద్రబాబు నాయుడు సంకల్పించారు. హైదరాబాద్‌లోని లేక్ వ్యూ ప్రభుత్వ గెస్ట్ హౌస్ వంటి భవనాలను జూన్ 2న స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర విభజన సమస్యలపై ఈ నెల 15న నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులతో చెప్పారు. లేక్ వ్యూ ప్రభుత్వ గెస్ట్ హౌస్‌ను పది సంవత్సరాల పాటు ఆంధ్ర ప్రదేశ్‌కు ఇవ్వడమైంది. కాగా, ఢిల్లీలోని ఆంధ్ర ప్రదేశ్ భవన్‌పై గత మార్చిలో పరిష్కరించబడింది. ఆ రెండు రాష్ట్రాలకు కేంద్రం కేటాయించింది. విభజన సమస్యలపై మార్చిలో దేశ రాజధానిలో రెండు రాష్ట్రాల సీనియర్ అధికారులతో కేంద్రం ఒక సమావేశం నిర్వహించింది.

# తడిసిన ధాన్యం కొనుగోలుకు అధికారులు ససేమిరా



హైదరాబాద్,సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూడా విలువ లేకుండా పోయింది. తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలంటూ ఆయన ఇచ్చిన వాటిని అధికారులు పట్టించుకోవడం లేదు. రైతుల కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయి తప్పితే తగ్గడం లేదు. "కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసినా రైతుల ఆందోళన చెందొద్దు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశిస్తాం" అంటూ వారం రోజుల క్రితం సీఎం రేవంత్. స్వయంగా సీఎంను కూడా అధికారులు బేఖాతరు చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనేది లేదని తేల్చి చెప్పారు. ఆరబెట్టి తీసుకొస్తేనే కాంటా పెడతామని స్పష్టంగా చెప్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన సీఎం చెప్పారు కదా అని రైతులు ప్రశ్నిస్తే, అవన్నీ అనవసరమని, నిబంధనల ప్రకారం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసిన అధికారులు తెగేసి చెబుతున్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్దవుతున్నా, మొలకెత్తుతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యం వీడడం లేదు. ఏడువేలకు పైగా కేంద్రాలు ఏర్పాటు చేసి వేగంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం సుమారు 5వేల కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిసింది.

### ఎండకు ఎండి.. వానకు తడిసి

ఓ రైతు వారం రోజులు కష్టపడి ధాన్యాన్ని ఆరబెట్టాడు. కాంటా పెట్టడంలో అధికారులు ఆలస్యం చేశారు. వర్షం రావడంతో ధాన్యం మొత్తం తడిసిపోయింది. ఆ ధాన్యాన్ని కాంట పెట్టాలంటే మళ్లీ ఆరబెట్టాల్సిందేనని అధికారులు చెప్పడంతో ఆ రైతు మళ్లీ ధాన్యాన్ని ఆరబెట్టాడు. తర్వాత మళ్లీ వర్షం పడి తడిసిపోయింది. రాష్ట్రంలోని మెజార్టీ కొనుగోలు కేంద్రాల్లోని పరిస్థితి ఇది. ధాన్యం ఆరబెట్టగానే కొనుగోలు చేస్తే రైతులకు ఈ ఇబ్బందులు తప్పేవి. అధికారుల నిర్లక్ష్యం, కొనుగోలు కేంద్రాల్లోని ఇతర సమస్యలు రైతులకు శాపంగా పరిణమిస్తున్నాయి.

### మిల్లుల్లో చోటేదీ?

ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యానికి మిల్లుల్లో చోటు లేకపోవడం కూడా కారణమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గత యాసంగి ధాన్యం, గత వానకాలం ధాన్యంతో మిల్లులన్నీ నిండిపోయాయి. ఈ యాసంగి ధాన్యం పెట్టేందుకు చోటు లేకుండా పోయింది. మొన్నటి వరకు మిల్లర్లు ఎలాగోలా కొంత ధాన్యాన్ని దించుకున్నప్పటికీ ఇప్పుడు పూర్తిగా చోటు లేకపోవడంతో దించుకునేందుకు ససేమిరా అంటున్నారు. ఈ కారణంతో పలు జిల్లాల్లో కొనుగోళ్లు నిలిచిపోయాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు కొన్ని జిల్లాల్లో ధాన్యాన్ని అధికారులు ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొంత ధాన్యాన్ని సిద్దిపేట జిల్లా మిల్లులకు తరలిస్తున్నారు.

### దయనీయంగా రైతుల

ఓవైపు కొనుగోలులో ఆలస్యం, మరోవైపు వరుస వర్షాలతో అన్నదాత పరిస్థితి ఆగమాగమైంది. వరుసగా కురుస్తున్న వర్షాల నుంచి ధాన్యాన్ని కాపాడుకోవడం రైతులకు సవాలుగా మారింది. భారీ వర్షాలకు కొట్టుకుపోతున్న ధాన్యాన్ని ఒడిసిపట్టేందుకు రైతులు పడుతున్న కష్టాలకు అంతేలేకుండా పోతున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో ఆరబెడుతున్న ధాన్యం వర్షాలకు తడిసి ముద్దవుతోంది. ఆ తర్వాత కూడా ఆరే పరిస్థితి లేకపోవడంతో ధాన్యం మొలకెత్తి రైతన్నకు గుండెకోత మిగిలిపోతోంది.

# మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులపై కేటీఆర్ హర్షం..




హైదరాబాద్,పూర్తిస్థాయి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులు దాదాపు పూర్తి కావడం పట్ల భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంలో నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో ఈ మల్టీలెవల్ కారు పార్కింగ్‌ను నిర్మించాలని 2016/2017లో నిర్ణయించామని చెప్పారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యమైన ఈ ప్రాజెక్టు ఎట్టకేలకు పూర్తికావచ్చిందని అన్నారు.ఇటువంటి మల్టీలెవల్ కార్ పార్కింగ్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ సూచించారు. ముఖ్యమైన జంక్షన్లు, మెట్రో స్టేషన్లు, కమర్షియల్ సెంటర్లకు సమీపంలో ఇలాంటివి మరిన్ని కట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నాంపల్లి మెట్రో స్టేషన్‌కు సమీపంలో హెచ్ఎంఆర్ఎల్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తుల్లో ఈ కాంప్లెక్సు నిర్మాణం జరుగుతుంది.ఇందులో 10 అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం, ఐదు అంతస్తుల్లో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్‌లతో కూడిన సినిమా థియేటర్ ఉంటు-ంది. మొత్తం 1,44,440 చదరపు అడుగుల విస్తీర్ణంలో 68శాతం పార్కింగ్, 32 శాతం వాణిజ్య సముదాయాలకు కేటాయిస్తున్నారు. పార్కింగ్ స్థలంలో 250 కార్లు, 200 ద్విచక్ర వాహనాలు నిలిపేందుకు అవకాశం ఉంటుంది.కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 4 లోపలకు, బయటకు వెళ్లే టర్మినల్స్ ఉన్నాయి. వాహనాల నిలుపుదల కోసం టర్న్ టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఈ టేబుల్‌పై వాహనదారుడు తమ వాహనాన్ని వదిలి తమ నిర్దేశిత పనులకు వెళ్లిపోవచ్చు. ఎంఎల్‌పీలోనికి వాహనం ప్రవేశించిన సమయంలో వాహనదారులకు స్మార్ట్ కార్డు జారీ అవుతుంది. తరచూ ఎంఎల్‌పీ వినియోగించే వారికి ఆర్ఎఫ్ఐడీ కార్డులు జారీ చేస్తారు.వాహనం కొలతల ఆధారంగా కంప్యూటరైజ్డ్ పార్కింగ్ సిస్టమ్ ద్వారా వాహనాల వర్గీకరణ జరుగుతుంది. ఎస్‌యూవీ లేదా సెడాన్ వాహనానికి తగినట్లుగా పార్కింగ్ సదుపాయం కేటాయించబడుతుంది. ఆ తర్వాత ట్రాన్స్‌పోర్టర్ షటిల్ ఆ వాహనాన్ని లిఫ్ట్ ద్వారా నిర్ణీత అంతస్తులో కేటాయించిన స్థలంలో పార్క్ చేస్తుంది. పార్కింగ్ చేసిన వాహనాన్ని తిరిగి పొందడానికి డ్రైవర్ పార్కింగ్ రుసుమును చెల్లించి, పార్కింగ్ టికెట్‌ను కార్డ్ రీడర్‌కు చూపగానే ట్రాన్స్‌పోర్టర్ షటిల్ ఆటోమేటిక్‌గా కారును వాహనదారుడికి అందజేస్తుంది. పార్కింగ్ కోసం కేవలం ఒక నిమిషం కంటే తక్కువ సమయం, తిరిగి పొందడానికి 2 నిమిషాల సమయం మాత్రమే పట్టనుంది.

## అత్యధిక లోక్‌సభ సీట్లు గెలుస్తున్నాం

యాదాద్రి,తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. శనివారం భువనగిరిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో తమ పార్టీకి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పుకొచ్చారు.దేశంలో మేధావులు , విద్యావంతులు బీజేపీకి అండగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా ఫలితాలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉంటాయన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ జారీలో కొత్త నిబంధనలు..

హైదరాబాద్,డ్రైవింగ్ లైసెన్స్ జారీకి ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకువస్తోంది. ఇప్పటి వరకు ఉన్న నింధనలలో కొన్నింటిని సవరించింది. డ్రైవింగ్ లైసెన్స్, ట్రైనింగ్ సంబంధించిన నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఈ కొత్త రూల్స్ జూన్ 1, నుంచే అమలులోకి రానున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ నిబంధనల మార్పు అంశంపై ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇకపై ఆర్‌టీఓ ఆఫీసుకు వెళ్లకుండానే డ్రైవింగ్ టెస్ట్ పాస్ కావొచ్చు.

### కొత్త నిబంధనల్లో ఎలాంటి మార్పులు?

నూతన నిబంధనల ప్రకారం ఇకపై వాహనదారులు ప్రభుత్వ ప్రాంతీయ రవాణా కార్యాలయం(ఆర్‌టీఓ)లో డ్రైవింగ్ పరీక్షకు హాజరు కావాల్సిన అవసరం లేదు. ఆర్‌టీఓ ఆఫీసుకు వెళ్లడానికి బదులుగా మీరు ప్రైవేట్ ట్రైనింగ్ సెంటర్ల వద్ద డ్రైవింగ్ టెస్టుకు హాజరుకావచ్చు. వారు డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించి వాహనదారుడికి ఓ సర్టిఫికెట్ ఇస్తారు.ఆ సర్టిఫికెట్ తీసుకుని ఆర్‌టీఓ ఆఫీసులో ఇవ్వాల్సి ఉంటుంది. దానితో పాటు పలు పత్రాలు సమర్పించాలి. ఈ నిబంధనల ముఖ్య ఉద్దేశం నేరుగా ఆర్‌టీఓ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరాన్ని తగ్గించడం. పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా లైసెన్స్ జారీ చేయడం. దీని ద్వారా సమయం కలిసొస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ డ్రైవింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు పలు నిబంధనలు పెట్టింది. లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కోసం అయితే ఒక ఎకరం భూమి కలిగి ఉండాలని స్పష్టం చేసింది. అలాగే ఫోర్ వీలర్ శిక్షణ కోసం అయితే మరో 2 ఎకరాల భూమి అదనంగా ఉండాలని పేర్కొంది. అన్ని రకాల సౌకర్యాలు కలిగి ఉంటే వారికి ప్రభుత్వం లైసెన్స్ జారీ చేస్తుంది.అలాగే అందులో ఉండే ట్రైనర్లకు కనీసం హైస్కూల్ డిప్లొమా అర్హత తప్పనిసరి చేసింది కేంద్రం. కనీసం 5 ఏళ్ల డ్రైవింగ్ అనుభవం ఉండాలని నొక్కి చెప్పింది. బయోమెట్రిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సిస్టమ్స్ మౌలిక అంశాలపై అవగాహన ఉండాలని తెలిపింది. లైట్ మోటార్ వెహికల్ శిక్షణ 4 వారాల్లో లేదా కనీసం 29 గంటల్లో పూర్తి చేయాలని




వివరించింది.అలాగే ఈ శిక్షణ రెండు విభాగాలుగా ఉండాలి.. థియరీ కోసం 8 గంటలు, ప్రాక్టికల్ కోసం 21 గంటలు కనీసం కేటాయించాల్సి ఉంది. హెవీ మోటార్ వెహికల్స్ అయితే 38 గంటల కనీస శిక్షణ.. 8 గంటలు థియరీ ఎడ్యుకేషన్, 31 గంటలు ప్రాక్టికల్ శిక్షణ తప్పనిసరి. కొత్తగా లైసెన్స్ తీసుకునేందుకు యత్నించేవాళ్లు ఈ నిబంధనలు దృష్టిలో ఉంచుకోవాలని తెలిపింది.

## కావేరీ జలాలపై పట్టింపు లేని స్టాలిన్

చెన్నై,రాష్ట్రంలో దశాబ్దాలుటా డీఎంకేకు వంతపాడుతుంటే కాంగ్రెస్ ఎలా అభివృద్ధి చెందగలదని, తెలంగాణా మాజీ గవర్నర్, సౌత్ చెన్నై లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ప్రశ్నించారు. ఏ పార్టీ అయినా స్వశక్తితో ఎదగాలని, ఇతర పార్టీల దయాదాక్షిణ్యాల పై ఎదగకూడదని హితవు పలికారు. శనివారం ఆమె వేలూరు జిల్లా స్వర్ణాలయ సందర్శనకు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com